విలేఖరులు కావలెను
ప్రజాపక్షమే లక్ష్యంగా సీనియర్ జర్నలిస్టు మేడే శాంతికుమార్ సారథ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి వెలువడుతున్న ధర్మఘంట తెలుగు దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాలకు జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, మండల విలేఖరులు కావలెను. ఆసక్తి గల వారు తమ బయోడేటాను ఈక్రింది చిరునామాకు పంపించగలరు..
స్ఫూర్తి పబ్లికేషన్స్, నెం: 7-8-94/2, శ్రీనగర్ కాలనీ, పానగల్ రోడ్డు, నల్లగొండ-508001. ఫోన్ నెం: 9885826108.
E-mail: shanthimama@gmail.com

ప్రజల కోసం - ప్రకృతి కోసం - సామాన్యుని గొంతుగా - సామాజిక సమరంగా స్ఫూర్తి పబ్లికేషన్స్ వారి

# ధర్మఘంట

తెలుగు జాతీయ దిన పత్రిక
TELTEL/2012/47103

సంపుటి : 12 సంచిక :74 నల్గొండ గురువారం 05-06-2025 ఎడిటర్ : మేడే శాంతికుమార్ పేజీలు : 4 వెల : రూ.1/-

## భారత్‌కు అందని జి-7 సదస్సు ఆహ్వానం



న్యూఢిల్లీ,జూన్4: అనూహ్యంగా జి-7 సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందలేదు. దీంతో ఈ దఫా ప్రధాని మోడీ సదస్సుకు హాజరు కావడం లేదు. కెనడాలోని పరిస్థితులే ఇందుకు కారణమన్న వాదనా ఉంది. కెనడాలోని అల్బెర్టాలో ఈ నెల 15 నుంచి 17 వరకు జరగనున్న జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా ఆహ్వానం అందలేదు. దీంతో ఆరేళ్లలో తొలిసారి ఈ సదస్సుకు ప్రధాని మోదీ దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్-పాక్‌ల మధ్య మధ్యవర్తిత్వం చేయడానికి అమెరికాను అనుమతించిన తర్వాత ఇది మరో దౌత్యపరమైన భంగపాటేనని పేర్కొంది.కెనడాలో జరగనున్న జీ7 సదస్సులో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధంతో పాటు- ప్రపంచం ఎదుర్కొంటు-న్న సవాళ్లపైనా చర్చించే అవకాశం ఉంది. అయితే, ఈ సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యే అవకాశం లేదని సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీకి ఇంకా ఆహ్వానం పంపలేదని తెలిసింది. ఒకవేళ ఆహ్వానం వచ్చినా.. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని మోదీ అక్కడికి వెళ్లకపోవచ్చనే వాదన ఉంది. దీంతో జీ7లో ప్రధాని మోదీ పాల్గొనకపోవడం ఆరేళ్లలో తొలిసారి అవుతుంది. ఇదే అంశంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, ఇటలీ, కెనడాతోపాటు- జర్మనీ అధినేతలు జీ7 సదస్సులో పాల్గొననున్నారని, వీరితోపాటు- బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా దేశాధినేతలకు ఆహ్వానం అందిందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ వెల్లడించారు. 2014కు ముందుకు జీ8గా ఉండేదని, నాటి ప్రధాని మన్మోహన్‌కు అప్పట్లో ఆహ్వానం వచ్చేదన్నారు. 2014 తర్వాత ఈ సంప్రదాయం కొనసాగినప్పటికీ.. ఆరేళ్లలో తొలిసారి మన ప్రధానికి ఆహ్వానం అందలేదన్నారు. ఎలా చూసినా.. దౌత్యపరంగా ఇదో భంగపాటేనన్నారు. ఇదిలాఉంటే, జీ7 దేశాల్లో భారత్ లేకున్నప్పటికీ.. నిర్వహణ దేశాల ఆహ్వానం మేరకు మన ప్రధాని ఆ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొంటు-న్నారు. గతేడాది ఇటలీ వేదికగా జరిగిన సదస్సుకు భారత్‌తోపాటు- ఆఫ్రికా, దక్షిణఅమెరికా, పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు పాల్గొన్నాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కూడా పాల్గొని తన గళాన్ని వినిపించారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ..

హైదరాబాద్,గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద బాధితుల పట్ల విద్యుత్ శాఖ అధికారి అమానవీయ ప్రవర్తనపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. సంబంధిత అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని అభ్యర్థిస్తూ సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు.లేఖలో ఇలా రాసుకొచ్చారు.

చార్మినార్‌లోని గుల్జార్ హౌస్‌లో జరిగిన వినాశకరమైన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ సంఘటన మన నగరాన్ని కలచివేసింది. మృతుల కుటుంబానికి ఊహించలేని దుఃఖాన్ని కలిగించింది. బాధితులకు పరిపాలన సాధ్యమైనంత మద్దతు అందించాల్సిన సమయంలో విద్యుత్ శాఖకు చెందిన ఓ అధికారి వారిపట్ల అసభ్యకరంగా, అనైతికంగా వ్యవహరించాడు.ఆ అధికారి ఇప్పటికే పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబం నుంచి ?2.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశాడు. అంతే కాకుండా.. ఇంట్లోని ఓ మహిళా సభ్యురాలి పట్ల అభ్యంతరకరమైన భాషను కూడా ఉపయోగించారు. ఆ అధికారి ఆమె ఫోన్‌ను లాక్కొని బెదిరింపులకు దిగాడు. ఇప్పటికే బాధలో ఉన్న కుటుంబాన్ని మరింత ఇబ్బంది పెట్టడం దారుణం.. ఇటువంటి ప్రవర్తన ఆమోదయోగ్యం కాదు. ఇది ప్రజా సేవా నైతికతను ఉల్లంఘించడం. ఇలాంటి ఘటనలు ప్రభుత్వ



యంత్రాంగానికి చెడ్డపేరు తెస్తాయి. ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. ఈ నేపథ్యంలో పూర్తి దర్యాప్తు జరిగే వరకు సంబంధిత అధికారిని వెంటనే సస్పెండ్ చేయండి..సంఘటనపై ఉన్నత స్థాయి విచారణను ప్రారంభించండి. అధికారిపై చట్టపరమైన, క్రమశిక్షణా చర్యలు తీసుకునేలా చూసుకోండి. బాధిత కుటుంబానికి అవసరమైన రక్షణ, మద్దతు అందించాలని రాజాసింగ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

## కేసీఆర్‌ను బద్నాం చేసేందుకే నోటీసులు..

హైదరాబాద్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో తెలంగాణ జాగృతి హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ధర్నాలో కవిత పాల్గొని మాట్లాడారు. రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారని ఆరోపించారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని.. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ గారు చేసిన తప్పా ? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలబెట్టడం తప్పా? అంటూ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ కాళేశ్వరం అంటూ విమర్శించారు. ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదని.. ఆ ప్రాజెక్టులో 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల మేర టన్నెల్ ఉందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో 1500 కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తిపోసిన మట్టితో దాదాపు 300 పిరమిడ్లు కట్టవచ్చునని.. కాళేశ్వరంలో వాడిన స్టీల్‌తో వంద ఈఫిల్ టవర్లు కట్టవచ్చన్నారు. కాళేశ్వరంలో పోసిన కాంక్రీట్‌తో 50 బూర్జు ఖలీఫాలు కట్టవచ్చునని తెలిపారు. అంత భారీ ప్రాజెక్టు కాళేశ్వరమని.. ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుందన్నారు. 40 టీఎంసీలతో హైదరాబాద్‌కు శాశ్వతంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు కాళేశ్వరమని.. మన పరిశ్రమలకు 16 టీఎంసీల నీళ్లు అందించే ప్రాజెక్టు కాళేశ్వరమని.. 90 మీటర్ల అడుగున ఉండే నీళ్లను 600 మీటర్లపైకి.. ఎత్తిపోసే ప్రాజెక్టు కేసీఆర్‌దేనన్నారు. గట్టి గుండె కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టును నిర్మించారని.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదన్నారు.తెలంగాణ సస్యశ్యామలం కావాలని కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరమని.. దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్‌ని బద్నాం చేయడానికి మాత్రమే కాళేశ్వరం కమిషన్ వేసిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తూ 90 శాతం పనులను మెఘా కృష్ణారెడ్డి కంపెనీకి ఇచ్చారని.. మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పొలాలను ఎండబెడుతోందని.. కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌస్ పనులు చేసిన మెఘా కృష్ణారెడ్డిని కమిషన్ ముందుకు పిలిచే ధైర్యం రేవంత్ రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల కోసం,



కాంట్రాక్టర్ల కోసం మాత్రమే పనిచేస్తోందని మండిపడ్డారు. 90 శాతం పంప్‌హౌస్‌ల పనులు చేసిన కాంట్రాక్టర్‌ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పౌరుషాన్ని చూపించాల్సిన సమయం వచ్చిందని.. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదంటూ నిలదీశారు. తెలంగాణ నీళ్లను ఏపీకి తరలించుకుపోతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు కేంద్రానికి ఫిర్యాదు చేయడం లేదని.. గోదావరి - పెన్నా అనుసంధానం పేరిట నీళ్లు తరలింపును తక్షణమే అడ్డుకోవాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. చంద్రబాబు ఎన్డీఏలో ఉన్నందున జల దోపిడి చేసినా రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రశ్నించడం లేదన్నారు.ఎనిమిది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమీ తేవడం లేదన్నారు. బీజేపీలో ఉన్న ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమన్నారు. బకనచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను ఈటల రాజేందర్ తీసుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హొదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల రాజేందర్ తీసుకోవాలన్నారు. గోదావరి నీటిలో వెయ్యి టీఎంసీల హక్కును సాధించే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మంచిర్యాల, రామగుండం ప్రాంతంలో ధర్నాకు వస్తున్న జాగృతి కార్యకర్తలను అరెస్టు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎందుకు ఇంత భయపడుతున్నది? ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమన్నారు. హైదరాబాద్‌లో ధర్నా చేయనివ్వకపోతే జిల్లాల్లో, గల్లీల్లో ధర్నా చేస్తామని హెచ్చరించారు.

## అమెరికాలో ఉద్యోగం చేసిన కవితకు తెలంగాణ పౌరుషం లేదు..



హైదరాబాద్,అమెరికాలో ఉద్యోగం చేసిన కవితకు తెలంగాణ పౌరుషం లేదని బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. తమ లాంటి వారికి తెలంగాణ వాదం నేర్పించింది బీజేపీ అని..తమకు కాకుండా ఇంకెవరికి తెలంగాణ పౌరుషం ఉంటది? అన్నారు. తమది హిందుగాళ్లు బొందు గాళ్లు అన్న రక్తం కాదని.. కవిత స్టేట్మెంట్ ఇచ్చే ముందు స్థాయి చూసుకోవాలని విమర్శించారు. తాజాగా ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. రాహుల్ గాంధీది ఇటలీ రక్తం.. మోడీది హిందువు రక్తం అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటలీ గాంధీ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని.. అమెరికా చెప్తే వినడానికి మాది పాత భారత్ కాదు ఇది కొత్త భారత్ అని తెలిపారు. రాహుల్ టి షర్ట్స్ వేసుకోవడం మాని తెలివితో మాట్లాడాలని ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్ ధర్నా చౌక్‌లు ఎత్తేసిందని.. కల్వకుంట్ల కుటుంబానికి, కవితకు ధర్నా చౌక్ లో నిలబడే అర్హత లేదన్నారు.కాళేశ్వరానికి అన్ని తానే అని అపర బ్రహ్మ కేసీఆర్ చెప్పుకున్నారు.. అపర బ్రాహ్మ అని చెప్పుకున్న కేసీఆర్‌కు కూతురు కవిత డాడీ డాడీ స్ట్రక్చర్ ఎలా నిర్మించారని మరొక్క లెటర్ రాయాలని బీజేపీ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ ఏ కాలేజీలో చదివారు.. ఎక్కడ సివిల్ ఇంజనీరింగ్ చేశారు? ఎన్ని ప్రాజెక్ట్ లు చేశారు? అని ప్రశ్నించారు. తాము ఇప్పటిదాకా ఈడీ ఒక్కదాన్నే చూపించామని.. మీరు చూడాల్సిన డీలు ఇంకా చాలా ఉన్నాయన్నారు. అధికార గణమంతా అందాల భామల చుట్టూ తిరిగారని.. తెలంగాణ రైతులు పండించిన పంట కొనుగోలు పూర్తిగా జరగలేదన్నారు. రైతులు వారి బాధలు చెప్పుకునేందుకు బీజేపీ భరోసాకు క్యూ కట్టారని వెల్లడించారు. సీఎం, మంత్రులు పరిపాలనను గాలికి వదిలి ఢిల్లీలో మకాం వేశారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి 18 నెలల్లో 45 సార్లు ఢిల్లీకి వెళ్లారన్నారు. భరోసాలో జాబ్ క్యాలెండర్ పై ఫిర్యాదులు వచ్చిందన్నారు.. వర్షాకాలం ముందే వచ్చిన రైతు బంధు రాకపోవడం బాధాకరమని తెలిపారు. మీ కుమ్ములాటలు పక్కన పెట్టి వెంటనే రైతు బంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## జోగులాంబ జిల్లాలో ఉద్రిక్తత..

గద్వాల:జోగులాంబ గద్వాల జిల్లాలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళన చేపట్టారు. గుట్టుచప్పుడు కాకుండా పనులు ప్రారంభించేందుకు కంపెనీ ప్రయత్నించడంతో మళ్లీ రైతులు ఆందోళన బాట పట్టారు. ఈ పలు గ్రామాలకు చెందిన రైతులు వ్యతిరేక ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్మాణం పనులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గాయత్రి ఇథనాల్ కంపెనీకి చెందిన కార్లు, టెంట్లను రైతులు ధ్వంసం చేశారు. పరిశ్రమకు చెందిన టెంట్లు, డబ్బాలకు రైతులు నిప్పు పెట్టారు.కంపెనీ నిర్మాణ పనులు చేయిస్తున్న కూలీలను రైతులు తరిమికొట్టారు. ఆందోళన చేస్తున్న రైతులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. రైతులు ఆందోళన చేపట్టనున్నారన్న సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలాన్ని మోహరించారు నిలువరించలేకపోయారు. కంపెనీకి చెందిన స్థలంలో ఉన్న వాహనాలను సైతం రైతులు ధ్వంసం చేశారు. మూడు కిందట కంపెనీ ఉండదని చెప్పిన యాజమాన్యం.. మళ్లీ పనులు ప్రారంభించేందుకు ఉపక్రమించడంతో పది గ్రామాల రైతుల ఆందోళన మొదలైంది.పెద్దధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీ పనులను గుట్టు చప్పుడు కాకుండా మళ్లీ కంపెనీ ప్రారంభించింది. దాంతో మరోసారి రైతులు ఆందోళన చేశారు. ఫ్యాక్టరీ వ్యతిరేక పోరుబాట పట్టడంతో మళ్లీ పెద్ద ధన్వాడ రణరంగంగా మారింది. నిర్మాణ పనుల నేపథ్యంలో గ్రామ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కంపెనీ పోరాట కమిటీ కూడా సూచించింది. ఈ మంగళవారం కీలక ప్రకటన కూడా విడుదల చేసింది. అర్ధరాత్రి ప్రజలంతా నిద్రలో ఉండగా.. దొంగల్లాగా ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమా




న్యం, టిప్పర్లు, హిటాచీలను ప్రైవేటు సైన్యంతో పెద్దధన్‌వాడలోని నిర్మాణ స్థలంలోకి తీసుకొచ్చినట్లు కమిటీ.గత ఆరునెలలుగా 12 గ్రామాల ప్రజలైన క్యాన్సర్ కారకాలు, విషాన్ని చిమ్మే పెట్టే ఫ్యాక్టరీని నిర్మించడంతోపాటు నిరసన నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అలంపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి సంపత్ కుమార్ హామీతో దీక్షలు విరమించామని గుర్తు చేసింది. అర్ధరాత్రి దొంగ దెబ్బ తీస్తారని ఊహించలేదని. ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి, శాంతియుతంగా పోరాడుతున్న సమయంలో ప్రజలపై దాడి చేసేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దురుద్దేశంతో ప్రైవేట్ సైన్యాన్ని మోహరిస్తూ ఫ్యాక్టరీ యాజమాన్యం ఏం కోరుకుంటుంది.. ప్రజల సహనాన్ని పరీక్షించడం దేనికి సంకేతమని ప్రశ్నించారు.

## మరోసారి ఇరకాటంలో మధ్యప్రదేశ్ మంత్రి..



న్యూఢిల్లీ,కల్నల్ సోఫియా ఖురేషిపై అనుచిత వ్యాఖ్యలు చేసి తీవ్ర ఇబ్బందులకు గురైన మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షా మరోసారి ఇరకాటంలో పడ్డారు. అత్యాచార బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఫొటో తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.దీంతో ఆయన మరోసారి విమర్శల పాలయ్యారు.మంత్రి విజయ్ షా.. అత్యాచార బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించారు. పరిహారానికి సంబంధించిన చెక్కును అందజేశారు. అత్యాచార ఘటనల విషయంలో గోప్యతా పాటించాల్సిన అవసరం ఉంటుంది. దీన్ని మంత్రి ఉల్లంఘించి.. ఆమె కుటుంబానికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. దీంతో మంత్రి గోప్యతను ఉల్లంఘించారంటూ విపక్షాలు దుమ్మెత్తిపోస్తున్నాయి.ఇటీవల ఖాండ్వాలో హత్యాచారానికి గురైన బాధిత కుటుంబాన్ని మంత్రి విజయ్ షా పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తూ.. నాయకులను, పార్టీ కార్యకర్తలను వెంట వేసుకుని వెళ్లారు. అక్కడ బాధిత కుటుంబాన్ని పరామర్శించి చెక్ అందజేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు తీసిన ఫొటోలను కార్యకర్తలు సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీంతో ఈ వ్యవహారం మరోసారి వివాదానికి తెరలేపింది. గోపత్యాను మంత్రి ఉల్లంఘించారంటూ ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి.ఇక పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది చనిపోయారు. దీనికి ప్రతీకారంగా భారత్.. పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దీనికి కల్నల్ సోఫియా ఖురేషి నాయకత్వం వహించారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి ఎప్పటికప్పుడు మీడియాకు తెలియజేస్తూ ఉండేవారు. దీంతో ఆమె మీడియాలో పాపులర్ అయ్యారు.అయితే ఓ పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొన్న మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షా.. సోఫియా ఖురేషిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్‌లో ఉగ్రవాదులు.. మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచేస్తే.. అదే ఉగ్రవాదుల మతానికి చెందిన సోఫియాఖురేషిని ప్రధాని మోడీ పాకిస్థాన్‌పైకి పంపించారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మతపరమైన వ్యాఖ్యలు చేయడంతో తీవ్ర దుమారం రేపాయి. మధ్యప్రదేశ్ హైకోర్టు కేసు నమోదు చేయాలని ఆదేశించింది. అంతేకాకుండా సర్వోన్నత న్యాయస్థానం కూడా చీవాట్లు పెట్టింది. మంత్రి క్షమాపణలు అంగీకరించబోమని తెలిపింది. తాజాగా మంత్రి మరోసారి వివాదంలో ఇరుక్కున్నారు.

## తెలుగు రాష్ట్రాలలో కోవిడ్ కలకలం.. రోజు రోజుకి పెరుగుతున్న కేసులు



హైదరాబాద్: దేశంలో కోవిడ్ కేసులు మళ్లీ కలకలం రేపుతున్నాయి. తాజాగా దేశంలోని పలు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు వెలుగుచూస్తున్నాయి. కోవిడ్ కొత్త వేరియంట్లు ఎన్‌బీ. 1. 8. 1, ఎల్ఎఫ్. 7లను భారత్‌లో గుర్తించినట్లు ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం ఇదివరకే వెల్లడించింది. ఇతర దేశాలతో పోలిస్తే.. దేశంలో వైరస్ వ్యాప్తి తక్కువగానే ఉన్నప్పటికీ జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కరోనా కలకలం రేపుతోంది. కోవిడ్ చాపకింద నీరులా విస్తరిస్తోంది.

### కర్నూల్ జిల్లాలో మరో ఇద్దరికి కోవిడ్..

కర్నూలు జిల్లాలో మరో ఇద్దరికి కొవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయింది. కర్నూలు జీజీహెచ్‌కు చెందిన ఓ ప్రొఫెసర్‌కు పరీక్షలు నిర్వహించగా.. కొవిడ్ నిర్ధారణ అయింది. నగరంలోని వెంకటరమణకాలనీకి చెందిన ప్రొఫెసర్ హొం ఐసోలేషన్‌లో చికిత్స పొందుతున్నారు. అలాగే మంత్రాలయం మండలం పరమాన్‌దొడ్డి తండాకు చెందిన 25 ఏళ్ల మహిళ అనారోగ్యంతో వారం రోజుల క్రితం కర్నూలు జీజీహెచ్‌లో చేరింది. ఆమెకు కరోనా పరీక్షలు చేయగా.. పాజిటివ్‌గా తేలింది. దీంతో ఆమెకు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇప్పటి వరకు కర్నూలు జిల్లాలో మూడు కోవిడ్ కేసులు నమోదు అయ్యాయి.

## సంపాదకీయం

**గురువారం 05-06-2025**

# పాక్ ప్రగల్భాలు అన్నీ అబద్ధాలు

భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో చిత్తుగా దెబ్బతిన్న పాకిస్థాన్ అసత్య ప్రచారాన్ని ఆపలేదు. ఇండియాపై తాము చేపట్టిన ఆపరేషన్ ఘన విజయం సాధించిందంటూ పాక్ ప్రధాన సైన్యాధికారి జనరల్ అసిం మునీర్ ఊదరగొట్టారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో చిత్తుగా దెబ్బతిన్న పాకిస్థాన్ అసత్య ప్రచారాన్ని ఆపలేదు. ఇండియాపై తాము చేపట్టిన ఆపరేషన్ ఘన విజయం సాధించిందంటూ పాక్ ప్రధాన సైన్యాధికారి జనరల్ అసిం మునీర్ ఊదరగొట్టారు. ఇస్లామాబాద్ మొదటి నుంచీ దిల్లీ చేతిలో చావుదెబ్బ తింటూనే ఉన్నా, ఇంతవరకు ఏ పాక్ ప్రధాన సైన్యాధికారీ తన వైఫల్యాన్ని ఒప్పుకోలేదు. పహల్గాం ఉగ్రదాడి క్రమంలో భారత్‌తో పోరాడలేక చేతులెత్తేసిన పాకిస్థాన్– తన ఓటమిని గెలుపుగా భ్రమింపజేయడానికి పూనుకుంది. ఇస్లామాబాద్ 1948లోనే కశ్మీర్‌లో ఘోర పరాజయం పాలైంది. నాడు కశ్మీర్‌లో కొంత భూభాగాన్ని మాత్రమే కైవసం చేసుకోగలిగిన పాకిస్థాన్ తనదే విజయమంటూ ప్రచారం చేసుకుంది. 1971లో తూర్పు పాకిస్థాన్‌లో ఓడిపోయే ముందురోజు వరకు భారత సైన్యం చిత్తయిపోతోందనీ, ఇక తమదే విజయమనే భ్రమను అప్పటి పాక్ నియంత యాహ్యా ఖాన్ ప్రచారం చేశారు. చివరికి పాక్ సైన్యం భారత్‌కు లొంగిపోవడంతో యాహ్యా అబద్ధాలు బట్టబయలయ్యాయి.

మునీర్‌దీ అదే నైజం...

పాకిస్థాన్ 1999 నాటి కార్గిల్ యుద్ధంలోనూ మట్టికరచింది. అందుకు నాటి ప్రధాన సైన్యాధికారి పర్వేజ్ ముషారఫ్ బాధ్యత వహించి రాజీనామా చేయాల్సిందిపోయి నవాజ్ షరీఫ్‌ను బలిపశువును చేశారు. షరీఫ్‌ను గద్దె దించి తానే దేశాధ్యక్షుడయ్యారు. ఆఖరికి ముషారఫ్ కూడా పరాయి దేశంలో శరణు పొందాల్సి వచ్చింది. ఓటమిని విజయంగా బుకాయించే నైజాన్ని తాజాగా జనరల్ అసిం మునీర్ కూడా ప్రదర్శించారు. ఆపరేషన్ సిందూర్‌తో చావు తప్పి కన్ను లొట్టపోయినా, తన కీలుబొమ్మ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి ఇప్పించుకున్నారు. 'గొప్ప వ్యూహం, సాహసిక నాయకత్వంతో భారత్‌ను చిత్తుగా ఓడించిన మునీర్'కు ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి ఇస్తున్న'ట్లు పాక్ మంత్రివర్గం ప్రకటించింది. నిజానికి ఆపరేషన్ సిందూర్‌తో భారత్ చెలరేగిపోతున్నప్పుడు జనరల్ మునీర్ భూగర్భ బంకరులో దాక్కున్నారు. దిల్లీ దెబ్బకు తోక ముడిచి కాల్పుల విరమణ అంటూ కాళ్ల బేరానికి వచ్చారు! పాకిస్థాన్‌కు గతంలో అయూబ్ ఖాన్ అనే ఫీల్డ్ మార్షల్ ఉండేవారు. అసిం మునీర్‌కూ ఆయనకూ మధ్య పోలిక ఉంది. 1959లో సైనిక తిరుగుబాటుతో అధికారం చేపట్టిన అయూబ్ ఖాన్ తనకు తానే ఫీల్డ్ మార్షల్‌నని చాటుకున్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ జనరల్ అసిం మునీర్ తన పదోన్నతి పత్రాన్ని తానే రూపొందించుకుని సంతకం పెట్టాలంటూ షెహబాజ్ షరీఫ్‌కు పంపారు. షెహబాజ్ కిమ్మకుండా దానికి ఆమోదముద్ర వేశారు. తాను గొప్ప అని చాటుకోవడంతోపాటు భారత్‌ను తక్కువ చేసి చూపడానికి పాక్ బోగస్ ప్రచారానికి దిగింది. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ భారత్ పర్యటనకు వచ్చినప్పుడే దిల్లీ పహల్గాంలో ఉగ్రదాడి పేరుతో కపట నాటకానికి తెరలేపిందని ఇస్లామాబాద్ ఆరోపించింది. పాక్ వల్ల ఇండియా భద్రతకు ముప్పు లేకపోయినా, స్వదేశంలో రాజకీయ లక్ష్యాలు సాధించుకోవడానికే భారత్ పహల్గాం దాడి అంటూ నాటకమాడిందని ఆరోపించింది. తన వాదనకు బలం చేకూర్చేందుకు నకిలీ వీడియోలు, ఫొటోలను ప్రచారంలో పెట్టింది. గతంలో పుల్వామా దాడి జరిగినప్పుడు భారత ప్రభుత్వ వైఫల్యాలను రాజకీయవాదులు, పాత్రికేయులూ విమర్శించారు. పాకిస్థాన్ నాటి వీడియోల్లోని పుల్వామా అనే పదాన్ని పహల్గాంగా మార్చి బోగస్ వీడియోలను వదిలింది. పహల్గాంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు పర్యాటకుల మతం తెలుసుకుని మరీ హతమార్చారనే వాస్తవాన్ని మరుగుపరచింది. ఆపరేషన్ సిందూర్‌తో భారత్ తమ ప్రార్థనాస్థలాలపై బాంబులు కురిపించి, అమాయకుల ప్రాణాలు తీసిందని పాక్ ఆరోపించింది. లష్కరే తయ్యిబా ఉగ్రవాద సంస్థ మురీద్కేలోని ఒక మసీదులో ప్రధాన కార్యాలయాన్ని నెలకొల్పింది. భారత్ దాడిలో అక్కడ హతులైన ఉగ్రవాదుల మృతదేహాలకు పాక్ జాతీయ జెండాను కప్పారనే సంగతిని ఇస్లామాబాద్ కప్పిపెట్టింది. యుద్ధంలో మరణించిన సైనికుల అంత్యక్రియలకు హాజరుకాని ఉన్నతస్థాయి సైన్యాధికారులు... ఉగ్రవాదుల ఖననంలో మాత్రం పాల్గొనడం ఆశ్చర్యకరం! ఉగ్రవాదుల ఖననం సందర్భంగా ప్రార్థన చేసిన లష్కర్ కమాండర్ అబ్దుల్ రవూఫ్ తలమీద భారీ నగదు బహుమతి ఉంది. అయినా అతడు ఉగ్రవాది కాదని పాక్ బుకాయించింది. బలూచిస్థాన్‌లో పాక్ సైన్యం దాడిలో మరణించినవారిని భారత్ దాడిలో హతమైన పాక్ పౌరులుగా భ్రమింపజేయడానికి నకిలీ ఫొటోలను ప్రచారంలో పెట్టింది.

ఎండగడుతున్న ఇండియా

ఆదంపూర్, భుజ్‌లలో ఎస్–400 క్షిపణి వ్యవస్థలను ధ్వంసం చేశామని పాకిస్థాన్ గొప్పలు చెప్పుకొంది. ఇది వట్టి అబద్ధమని నిరూపించడానికి ప్రధాని మోదీ ఆదంపూర్ స్థావరానికి వెళ్లి అక్కడ చెక్కుచెదరకుండా ఉన్న ఎస్–400 వ్యవస్థ ముందు ఫొటో దిగి ప్రపంచానికి విడుదల చేశారు. పహల్గాం దాడి వెనక పాక్ హస్తం, దానికి ప్రతిగా తాము చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో పాటు సింధు జలాల ఒప్పందం అమలును నిలిపేయడం గురించి ప్రపంచానికి వివరించడానికి భారత్ ఏడు పార్లమెంటరీ బృందాలను విదేశాలకు పంపింది. పులిని చూసి నక్క వాతపెట్టుకున్నట్లు పాకిస్థాన్ కూడా బిలావల్ భుట్టో నాయకత్వంలో ప్రతినిధి బృందాన్ని విదేశాలకు పంపింది. భారత్ భారీగా నష్టపోయిందంటూ ఇస్లామాబాద్ చేస్తున్న దుష్ప్రచారాన్ని దిల్లీ సమర్థంగా అడ్డుకుంటోంది. తన దాడిలో ధ్వంసమైన పాక్ స్థావరాల వీడియోలు, ఫొటోలను ప్రపంచానికి చూపుతోంది. పాక్ దాడిలో దెబ్బతిన్నాయంటున్న భారతీయ స్థావరాలు నిక్షేపంలా ఉన్నాయని నిరూపించడానికి వాటి చిత్రాలనూ విడుదల చేస్తోంది. తద్వారా ఓటమిని విజయంగా చూపే పాక్ నైజాన్ని ఎండగడుతోంది.

# వలసల పేరిట విలువలపై ఉక్కుపాదం!



న్యూఢిల్లీ,ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వ శర్మ నేతృత్వంలోని అసోం ప్రభుత్వం సరియైన పత్రాలు లేని విదేశీయులను బంగ్లాదేశీయులకు వెనక్కి పంపించే ప్రయత్నాలను ఇటీవల వేగవంతం చేసింది. విదేశీయులుగా ప్రకటించిన వారిని వెనక్కి పంపించేయాలని 2025 ఫిబ్రవరి 4న సుప్రీం కోర్టు సైతం సమర్థించిన ఈ విధానం బంగ్లాదేశ్ ప్రభుత్వంతో అధికారిక సమన్వయంతో అమలు చేయకపోవడం వల్ల తీవ్ర వివాదానికి దారితీస్తోంది. అంతేకాకుండా అంతర్జాతీయ నిబంధనలకు కట్టుబడి ఉండకపోవడం వెనక్కి తిప్పి పంపించడానికి అసోం కేంద్రంగా ఎంచుకోవడం మానవత్వానికి సంబంధించి విస్తృతమైన పరిణామాలు ఈ ప్రాంతంలో ఉనికికి సంబంధించిన విధానాలపై ప్రశ్నలను కూడా లేవనెత్తుతున్నది. విదేశీ పౌరులు ముఖ్యంగా సరియైన పత్రాలులేని వలసదారులను తిప్పి పంపించడానికి అంతర్జాతీయ నిబంధనలు, సంప్రదాయాలు ఉన్నాయి. మానవ హక్కులు, గౌరవం, ద్వైపాక్షిక సహకారాలకు ఇవి ప్రాధాన్యత ఇస్తున్నాయి. 1951 నాటి శరణార్థుల ఒప్పందం, అలాగే 1967 నాటి దాని ప్రోటోకాల్ భారత్‌కు వర్తించవు. ఎందుకంటే వాటిపై అది సంతకం చేయలేదు. వేధింపులు, చిత్రహింసలు లేదా ప్రాణహాని ప్రమాదాలు ఎదుర్కొనే దేశాలకు శరణార్థులను తిప్పి పంపరాదని ఈ ఒప్పందంలో ఉద్దేశిస్తున్నాయి. అలాగే అంతర్జాతీయ మానవ హక్కుల డిక్లరేషన్ (1948), పౌర రాజకీయ హక్కులకు సంబంధించిన అంతర్జాతీయ ఒడంబడిక( %×అ–వతీఖ్ఆశీఖ్తుశ్రీ తీమ్ఫ్ఎ%) (1966) కూడా జీవించే హక్కు, స్వేచ్ఛ, ఏకపక్ష నిర్బంధంనుంచి రక్షణను నొక్కి చెబుతున్నాయి. సరియైన పత్రాలు లేని వారికి కూడా ఇవి వర్తిస్తాయి. చట్టబద్ధమైన తరలింపునకు కొన్ని అంతర్జాతీయ నిబంధనలు ఉన్నాయి. అవేమిటంటే ఏ వ్యక్తినైతే వెనక్కి పంపిస్తున్నారో అతని జాతీయతను సంబంధిత దేశంతో దౌత్యమార్గాల ద్వారా ధ్రువీకరించుకోవాలి. అలాగే తమను విదేశీయులుగా ప్రకటించడంపై అప్పీలు చేసుకునే హక్కుతోపాటుగా న్యాయపరమైన చర్యలకు వలసదారులకు అవకాశం ఉండాలి. చివరగా వలసదారుల తరలింపు అనేది వారిని స్వీకరించే దేశంతో సమన్వయంతో పాటుగా వారి రక్షణ, గౌరవప్రదమైన తరలింపును కలిగి ఉండాలి. అలాగే వలసదారులను జనసంచారం లేని ప్రాంతాలు లేదా ఘర్షణలు జరిగే ప్రాంతాల్లో వదిలేయడం లాంటివి లేకుండా తరలింపు ఉండాలి. అయితే భారత దేశం అనుసరిస్తున్న వలసదారులను వెనక్కి పంపించే విధానం ఈ నిబంధనలకు భిన్నంగా ఉంది. వలసదారుల తరలింపునకు సంబంధించి అధికార ఒప్పందాలు లేకుండా భారత్ బంగ్లాదేశ్ సరిహద్దు గుండా జనాన్ని బలవంతంగా తరలించడం ద్వారా భారత్ ప్రాణహాని ఉన్న దేశానికి వ్యక్తిని తిప్పి పంపకూడదన్న సూత్రాన్ని ఉల్లంఘించడమే కాకుండా మానవతా సంక్షోభాన్ని సృష్టిస్తోంది. ఈ విధానంపై 2025 మే 8న ఆందోళన వ్యక్తం చేసిన బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ తరలింపునకు సంబంధించిన నిబంధనలకు కట్టుబడి ఉండాలని భారత్ విజ్ఞప్తి చేసింది. పారదర్శకత, సమన్వయం లేకపోవడంతోపాటు వెనక్కి తిప్పి పంపేవారిని కళ్లకు గంతలు కట్టడం, చేతులకు బేడీలు వేయడం వంటివి చేస్తున్నారన్న వార్తలు మానవ నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని విమర్శలకు కారణమవుతున్నాయి. జనసంచారం లేని ప్రాంతంలోకి వ్యక్తులను బలవంతంగా తరలించడం మానవ హక్కులకు వ్యతిరేకమని ఎందుకంటే అవి వారి ప్రాణాలకు ముప్పు కావడమే కాకుండా దౌత్యపరమైన ఒడంబడికలకు వ్యతిరేకమని అసోం విదేశీ ట్రిబ్యునల్ మాజీ సభ్యుడు శిశిల్‌డే అంటున్నారు. ఢిల్లీ, గుజరాత్, రాజస్తాన్ లాంటి రాష్ట్రాల నుంచి సరియైన పత్రాలులేని వలసదారులను బంగ్లాదేశ్‌తో విశాలమైన సరిహద్దు కలిగి ఉన్న పశ్చిమ బెంగాల్ ద్వారా కాకుండా అసోం, త్రిపుర మార్గాల ద్వారా వెనక్కి పంపించాలన్న నిర్ణయం గందరగోళానికి దారి తీయడమేకాకుండా రాజకీయ రవాణాపరమైన ఆలోచనతో తీసుకున్న నిర్ణయంగా కనిపిస్తోంది. ఎందుకంటే 1970 దశకం నుంచి కూడా దేశం లో జరిగిన విదేశీ వ్యతిరేక ఉద్యమానికి అసోం కేంద్రంగా ఉంది. పౌర సత్వానికి కటాఫ్ తేదీగా 1971 మార్చి 25ను నిర్ణయించడమే బంగ్లాదేశ్ నుంచి వలసల విషయంలో ఈ రాష్ట్రం చారిత్రకంగా ఎంత సున్నితంగా ఉందో అర్థమవుతోంది.

ఇక రవాణా పరంగా చూస్తే సరిహద్దు భద్రతా దళం (బిఎస్ఎఫ్)తో సమన్వయం లాంటి వాటితో పాటుగా అసోం, త్రిపుర సరిహద్దులు వలసదారులను తిప్పి పంపే ఆపరేషన్లకు ఎక్కువ అనుకూలంగా ఉంటాయి. అంతేకాకుండా అసోం, త్రిపురలోని బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వాలు కూడా అక్రమ వలసదారులను వేగంగా గుర్తించి వెనక్కి పంపించడానికి ప్రాధాన్యత ఇస్తున్నది. దీనికి భిన్నంగా తృణమూల్ కాంగ్రెస్ పాలనలోని పశ్చిమ బెంగాల్ వలసల విషయంలో మరింత సంక్లిష్టమైన రాజకీయ వైఖరిని అవలంబిస్తోంది. బంగ్లాదేశ్ ప్రాంతానికి చెందని వారితో పాటుగా రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్న బెంగాలీ మాట్లాడే వారిని బెంగాలీ వ్యతిరేకులుగా ముద్ర వేయడాన్ని, బలవంతంగా వారిని వెనక్కి పంపించే విధానాలకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మొదటి నుంచి వ్యతిరేకమనే విషయం తెలిసిందే. ఈ రాజకీయ భిన్నవైఖరి కారణంగానే పశ్చిమ బెంగాల్ కాకుండా అసోం, త్రిపురలను వలసదారులను వెనక్కి పంపించడానికి ఎంచుకోవడానికి కారణమైందని అర్థమవుతోంది. అయితే ఈ వైఖరి రవాణా పరమైన, నైతికపరమైన సమస్యలను లేవనెత్తుతోంది. 2025 మే 25న ఘజియాబాద్ నుంచి అగర్తలకు సైనిక విమానం ద్వారా 160 మంది వలసదారులను తరలించడం లాంటి ఘటనలు ఆందోళన, అస్పష్టతలను కలిగిస్తున్నాయి. నిర్బంధంలో ఉన్న వారెక్కడున్నారనే దానిపై తనకేమీ తెలియడం లేదని వారి కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేయడం మానవ హక్కులపరమైన సమస్యలకు అద్దం పడుతున్నాయి. వలసదారులను కళ్లకు గంతలు కట్టి, చేతులకు బేడీలు వేసి జనసంచారంలేని ప్రాంతంలో లేదా సుందర్బ న్స్ లాంటి ప్రమాదకరమైన ప్రాంతాల్లో వదిలేస్తున్నట్టు వస్తున్న వార్తలు ఈ ప్రక్రియ ఎంత అమానుషంగా జరుగుతోందో ఎత్తిచూపుతోంది. మయన్మార్‌నుంచి నిర్దాక్షిణ్యంగా తరిమివేయబడ్డ రోహింగ్యాలు కూడా వీరిలో ఉండడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఎందుకంటే వారు స్వదేశానికి తిరిగి వెళ్లిన తర్వాత తీవ్రమైన వేధింపులు, చిత్రహింసలకు గురయ్యే ప్రమాదం ఉంది. 40 మంది రోహింగ్యాలను అండమాన్ నికోబార్ దీవులకు విమానంలో తీసుకు వచ్చి మయన్మార్ సమీపంలోని సముద్రం వద్ద వదిలేశారని, ట్రంప్ తరహా క్రూరత్వ విధానంతో పోలుస్తూ తీవ్ర వార్త ఆరోపించింది. విచక్షణారహితంగా అమలు చేసే విధానంలో భారతీయ పౌరులను కూడా విదేశీయులుగా తప్పుగా గుర్తించే ప్రమాదం కూడా ఉంది. అసోంలో 'మియా'గా ముద్రపడిన బెంగాలీ మాట్లాడే ముస్లింలు ఓటరు గుర్తింపు కార్డులు, ఆధార్ కార్డులు లాంటి సరైన పత్రాలు కలిగి ఉన్నప్పటికీ వేధింపులకు గురి అవుతున్నారు. ఈ ప్రక్రియ దేశచట్టాలను బేఖాతరు చేయడం. అట్టడుగు వర్గాల కష్టాలను మరింత ఎక్కువ చేసేదిగా ఉంది. అసోం వలసల విషయంలో బిజెపి వైఖరి దాని హిందూ జాతీయతా విధానానికి అద్దం పడుతున్నది. ముస్లింలు ముఖ్యంగా బంగ్లాదేశ్ ప్రాంతానికి చెందిన వారిని 'చొరబాటుదారులు' గా దేశ భద్రత, హిందూ ఉనికికి ముప్పుగా అది అభివర్ణిస్తోంది. పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) కింద హిందువుల పట్ల ఉదారత చూపడం, మరోవైపు ముస్లిం వలసదారులను మనుషుల కన్నా తక్కువగా చూడడం, వారిని 'చెదపురుగులు'గా అభివర్ణిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా 2018లో చేసిన వ్యాఖ్యలు దీనికి నిదర్శనం. 2014కు ముందు రాష్ట్రంలో ప్రవేశించిన హిందూ బంగ్లాదేశీయులపై ఎలాంటి చర్యా ఉండబోదంటూ అసోం ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వ శర్మ చేసిన ప్రకటన సైతం ఈ మతపరమైన వివక్షను నెత్తికెత్తుతోంది. ఇది మతంతో సంబంధం లేకుండా అన్ని వలసలను వ్యతిరేకించే అసోం జాతీయ వాదుల వైఖరికి భిన్నమైనవి. ఈ మతతత్వ ముద్ర ఎన్నికల ప్రయోజనాలకు పనికి వస్తుంది. 2016లో అసోం అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ముస్లిం 'చొరబాట్ల' భయాన్ని జనంలో కలిగించడం ద్వారా పరిపాలన సవాళ్ల నుంచి వారి దృష్టిని మళ్లించాలని బిజెపి అనుకుంటోంది. అయితే దీని వల్ల స్థానిక అసోమీ ఓటర్లు దూరమయ్యే ప్రమాదం ఉంది. అంతేకాకుండా ఈ విధానం భారత్ బంగ్లాదేశ్ సంబంధాలను మరింత దెబ్బ తీసే ప్రమాదం ఉంది. బంగ్లాదేశ్ సరిహద్దులకు ఆనుకొని వున్న ప్రాంతాలు ముఖ్యంగా ధుబ్రి, నాగావ్, మోరీగావ్, బార్‌పేట, సల్మారా మంతకార్, గోల్‌పారా జిల్లాలోని స్థానికంగా నివాసమున్న భారతీయ పౌరులకు ఆయుధాల లైసెన్స్ మంజూరు చేయాలని గత మే 28న అసోం మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయం తీవ్రమైన చర్చను రగిలించింది. ఈ విధానం బెంగాలీ మాట్లాడే ముస్లింలు, చాలా వరకు బంగ్లాదేశ్ ప్రాంతానికి చెందినవారే మెజారిటీగా వున్న ప్రాంతాలు స్థానిక అసోమీ ప్రజలు మైనారిటీగా ఉన్న ప్రాంతాలను టార్గెట్ చేస్తోంది. ముఖ్యంగా బంగ్లాదేశ్‌లో అశాంతి వలసదారులను వెనక్కి పంపించేందుకు అసోం చేపట్టిన ప్రయత్నాల కారణంగా ఈ వర్గాలు అభద్రతా భావాన్ని ఎదుర్కొంటున్నాయని బిశ్వ శర్మ భావిస్తున్నారు. 1959 నాటి ఆయుధాల చట్టం, 2016 ఆయుధాల నిబంధనలు ఈ విధానానికి మూలం. ఈ విధానం పౌరులను సాయుధులుగా మార్చడానికి సంబంధించినది కాదని 1979 1985 మధ్య జరిగిన ఒకప్పటి అసోం ఆందోళన నాటి డిమాండ్‌ను నెరవేర్చడమని శర్మ

# ఆగస్ట్ 15 నాటికి భూ సమస్యలు పరిష్కారం

జనగామ, ధరణి పోర్టల్‌కి భూభారతి పోర్టల్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తున్నామన్నారు. సోమవారం పాలకుర్తిలో మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. . జూన్ 3 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి ద్వారా అధికారులు ప్రజల దగ్గరకే వస్తారని చెప్పారు. జూన్ 3 నుంచి 20 తేదీ వరకు రెవెన్యూ వ్యవస్థే మీ గ్రామానికే వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఆగస్టు 15 నాటి భూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అన్ని మండలాల్లో –ట్రైనింగ్ ఇచ్చిన సర్వేయార్లతో సర్వే జరుగుతుందని తెలిపారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లు ప్రభుత్వం విడుదల చేస్తోందన్నారు. ఇళ్లు రాలేదని ఎవరు ఆందోళన, నిరుత్సాహపడవద్దని.. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ స్కీమ్ నిరంతరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. నిరుపేదైన ప్రతి ఒకరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. రాబోయే రోజుల్లో కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఎవరూ ఊహించని విధంగా అప్లికేషన్లు వచ్చాయన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో అక్రమాలు జరగొద్దని.. ఒక్క అనర్హుడికి కూడా లబ్ది జరగొద్దనే ఉద్దేశంతోనే స్కీమ్ ఇంప్లిమెంట్‌కు కొంత ఆలస్యం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగ సంఘాలతో రెండు మూడు పర్యాయాలు ఇంతకుముందే చర్చించామని తెలిపారు. జూన్ 5న జరగబోయే కేబినెట్ భేటీలో ఉద్యోగుల సమస్యలపైన చర్చిస్తామని తెలిపారు. ఉద్యోగులను మా ప్రభుత్వం గౌరవిస్తుందని.. అదే విధంగా ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

# పర్యావరణం పరంగా కొల్లేరు కీలకం

అమరావతి,పర్యావరణం పరంగా కీలకమైన కొల్లేరు సరస్సును తప్పక రక్షించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. కొల్లేరు వాసుల సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించాల్సి ఉందన్నారు. కొల్లేరుపై కేంద్ర సంస్థల ఆదేశాలు, పర్యావరణం, కాంటూరు అంశాలపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మంది ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కొల్లేరు కాలుష్యం కాకుండా డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలన్నారు. కొల్లేరు నీటిని సముద్రంలోకి తీసుకెళ్లే ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాల్సి ఉందన్నారు. కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య ఉన్నందున ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రతిపాదనలను సీఈసీ, సుప్రీంకోర్టు ముందుంచి వారిని ఒప్పించాలి. పర్యావరణంతోపాటు– ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్షించారు. కొల్లేరు పరిధిలో మూడు లక్షల మంది ప్రజలు ఉన్నారు... కొల్లేరు కాంటూరు పరిధి అంశంలో చాలా కాలంగా వీరు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరి సమస్య పరిష్కారం కోసం 2014 నుంచి 2019 మధ్య నాటి తెలుగుదేశం ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా 2018లో నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములను కొల్లేరు పరిధి నుంచి మినహాయించి కొత్త సరిహద్దులను నిర్ధారించాలని చెప్పింది. ఈ మేరకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి సిఫారసు కూడా చేసింది. అయితే దీనిపై కొందరు అభ్యంతరాలు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ఎటు–వంటి ప్రయత్నమూ చేయలేదు. కొల్లేరు సమస్య పరిష్కారంపై పట్టు–దలగా ఉన్న కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ ప్రాంతం ఎమ్మెల్యేలతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...'కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా చూడాలి. కొల్లేరులోకి వెళ్తున్న డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలి. విచ్చల విడిగా డ్రైన్లు వదిలేసి కొల్లేరును కాలుష్యమయం చేసే పక్రియకు బ్రేక్ పడాలి. డ్రైన్‌లో పూడికలు తొలగించాలి....నీరు సులువుగా వెళ్లే అవకాశం కల్పించాలి. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే ఉప్పుటేరు అక్రమణలను తొలగించాలి. ఉప్పుటేరు పూడిక తీసి, ఆక్రమణలు తొలగించి నీరు సముద్రంలోకి వెళ్లేలా చేయాలి. అవుట్ లెట్లు– పూర్తిగా క్లియర్ చేయాలి. ఈ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కొల్లేరు రైతుల సమస్యలపై మాట్లాడుతూ.... 'కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య నేపథ్యంలో ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సీఈసీని, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలి. పక్షులు, పర్యావరణంతో పాటు– ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమీక్షకు చీఫ్ సెక్రటరీ విజయానంద్‌తో పాటు– అధికారులు, డిప్యూటీ–స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు.

# జగన్ రాంగ్ రూట్? వాళ్లు నేరస్తులని తెలిసి కూడా పబ్లిక్‌గా సపోర్ట్ ఎందుకు?

అమరావతి,రెడ్ బుక్, రెడ్ బుక్ అనుకుంటూ.. జగన్ పూర్తిగా ఆ మాయలో పడిపోయి ఏం చేస్తున్నారో కూడా అర్థం కాకుండా ప్రవర్తిస్తున్నట్టుంది. తాజాగా ఆయన తెనాలిలో పర్యటించారు. పోలీసుల చేతిలో దెబ్బలు తిన్న యువకుడి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు, వారిని ఓదార్చారు. తెనాలిలో జాన్ విక్టర్ కుటుంబాన్ని కలసి, పరామర్శించిన అనంతరం మీడియా ముందుకొచ్చి ప్రభుత్వంపై మండిపడ్డారు. పోలీసులతో కావాలనే ఆ యువకులను కొట్టించారని, ప్రభుత్వం తప్పు చేసిందంటూ ధ్వజమెత్తారు.

ఆ ముగ్గురు ఎవరు..?

తెనాలిలో ఇటీవల పోలీసులు బహిరంగంగా ముగ్గురు యువకులను లాఠీలతో చితకబాదిన విషయం తెలిసిందే. ఈ ఘటన బయటకొచ్చాక భిన్నరకాల ప్రతిస్పందనలు వచ్చాయి. ఆ యువకులు ఎలాంటి తప్పయినా చేయొచ్చు, కానీ పోలీసులకు వారిని బహిరంగంగా కొట్టే హక్కు లేదని కొంతమంది సామాజి ఉద్యమ నాయకులు వాదించారు. మరికొందరు వారు చేసిన తప్పుకి అలా బహిరంగంగా కొట్టడమే సరైన పని అని సమర్థించారు. ఇంకొందరు ఇక్కడ సామాజిక కోణం వెదికారు. వారిలో దళితులు ఉన్నారని. వారిని కొట్టడం సామాజిక న్యాయమేనా అన్నారు. సహజంగానా వేసీపీ ఈ ఘటనలో రెడ్ బుక్ ని తీసుకొచ్చింది. ఇక్కడ పోలీసుల చేతిలో దెబ్బలు తిన్నవారిలో ఎవరూ బుద్ధిమంతులు లేరు. పక్కా పోకిరీలు. వారిపై పాత కేసులు చాలానే ఉన్నాయి. అవి కూడా వైసీపీ హయాంలో నమోదయ్యాయి. ఆ కేసులకు ఈ ఘటనకు సంబంధమే లేదు. కానిస్టేబుల్ పై చేయి చేసుకున్నారనే కారణంతో ఆ ముగ్గురిని పోలీసులు చితక్కొట్టారు. ఆ తర్వాత రిమాండ్ కి పంపించారు. ఇక్కడ జగన్ ఓ లాజిక్ తీస్తున్నారు. తప్పు చేసినా సరే వారిని శిక్షించే అధికారం పోలీసులకు లేదంటున్నారు. పాత కేసులు ఉన్నంత మాత్రాన వారిని మరోసారి తప్పుడు కేసుల్లో ఇరికిస్తారా అంటున్నారు. తాజాగా తెనాలిలో జగన్ చేసిన వ్యాఖ్యలు మరింత సంచలనంగా మారాయి. జగన్ పరామర్శ వ్యవహారం వైసీపీని సమర్థించే వారికి కూడా నచ్చడం లేదంటే అతిశయోక్తి కాదు. తటస్థులు ఈ విషయంలో జగన్ కి చురకలంటిస్తున్నారు. నేరస్తులకు బహిరంగంగా మద్దతు తెలుపుతున్న



జగన్ ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారంటూ మండిపడ్డారు. అంటే ఈ ఘటనతో జగన్ సెల్ఫ్ గోల్ వేసుకున్నట్టు స్పష్టమవుతోంది. సాక్షాత్తూ హోం మంత్రి అనిత కూడా ఈ విషయంపై స్పందించారు. శాంతి భద్రతలకు సంబంధించిన అంశాన్ని జగన్ రాజకీయం చేస్తున్నారని అన్నారు. దళితులకు అన్యాయం జరిగిందని అందుకే పరామర్శించడానికి వస్తున్నానని చెప్పుకుంటున్న జగన్, తన హయాంలో దళితులను తప్పుడు కేసుల్లో ఇరికించి ఎందుకు హింసించాలని నిలదీస్తున్నారు. అప్పుడెందుకు జగన్ పరామర్శలకు రాలేదని ప్రశ్నిస్తున్నారు.

గంజాయి మామ..

జగన్ పరామర్శ ఘటనకు సంబంధించి ఆ ముగ్గురు పాత నేరస్తులపై గంజాయి కేసులు కూడా ఉన్నట్టు పోలీసులు తెలిపారు. దీంతో టీడీపీ గంజాయి మామ అంటూ జగన్ పై ఓ ఎపిసోడే నడుపుతోంది. గంజాయి మామను స్థానికులు అడ్డుకున్నారంటూ వీడియోలు పోస్ట్ చేస్తోంది టీడీపీ. మొత్తమ్మీద ఈ ఎపిసోడ్‌తో వైసీపీకి ఏమైనా లాభం ఉంటుందేమో తెలియదు కానీ, వ్యక్తిగతంగా జగన్‌ని అభిమానించే కొంతమంది కూడా ఆయన వ్యవహార శైలిని తప్పుబడుతున్నారు. గంజాయి బ్యాచ్ కి జగన్ మద్దతేంటని లాజిక్ తీస్తున్నారు. నేరస్తులను కూడా సామాజిక వర్గాల వారీగా చూడాల్సిన దౌర్భాగ్యం జగన్ కి పట్టడమేంటని మండిపడుతున్నారు.

# తుని కేసును తిరగదోడే ఆలోచన లేదు

అమరావతి, తుని ఘటనలో నమోదైన కేసును తిరగదోడే ఉద్దేశం లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. కేసును కొట్టివేస్తూ రైల్వే కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై అప్పీల్‌కు వెళ్లే యోచన లేదని తెలిపింది. తుని కేసును హైకోర్టులో అప్పీల్ చేయాలనే ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని అధికారులను ఆదేశించింది. విషయం ప్రభుత్వ పెద్దల దృష్టికి రాగానే అప్పీల్ ఆలోచన విరమించు కోవాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఏ స్థాయిలో ఆమోదంతో ఈ ఫైల్ నడిచిందనే అంశంపై ప్రభుత్వం ఆరా తీస్తోంది. కేసుపై ఆర్పీఎఫ్ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ చేసిన ప్రతిపాదనల ఆధారంగా ఉత్తర్వులు వెలువడినట్లు అధికారులు గుర్తించారు. సున్నితమైన ఇలాంటి అంశాలపై అలసత్వాన్ని ఉపేక్షించేది లేదని అధికారులను ప్రభుత్వం హెచ్చరించింది. ప్రభుత్వ ఆదేశాలతో జీవోను రద్దు చేస్తూ ఉత్తర్వులు వెలువడనున్నట్లు సమాచారం. కేసుపై ఆర్పీజీ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ– కమిషనర్ చేసిన ప్రతిపాదనల ఆధారంగా ఉత్తర్వులు వెలువడినట్టు గుర్తించింది. ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని ప్రభుత్వం నుంచి అధికారులకు హెచ్చరికలు జారీ అయ్యాయి. దీనికి సంబంధించి ఎవరు బాధ్యులు అనేదానిపై పరిశీలన చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించింది. తుని కేసును కొట్టివేస్తూ రైల్వే కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై అప్పీల్‌కు వెళ్లే ఆలోచన ప్రభుత్వానికి లేదు అని అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. తుని కేసును హైకోర్టులో అప్పీల్ చేయాలనే ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని ఆదేశించారు.

# నేరగాళ్లకు మాజీ సీఎం జగన్ పరామర్శలా

అమరావతి,నేరగాళ్లకు మాజీ సీఎం జగన్ పరామర్శ.. దిగజారుడు ఓట్ల రాజకీయానికి పరాకాష్ట అని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అన్నారు. గంజాయి బ్యాచ్ సానుభూతి పలకడం బాధాకరమని రఘురామకృష్ణంరాజు అన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో ఆత్మహత్యలే తప్ప హత్యలుండవు అనే సామెత జగన్‌లాంటి వారిని చూసే వచ్చింది. గంజాయి బ్యాచ్‌ను పరామర్శించి రాజకీయంగా ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులపై హత్యాయత్నం చేసిన నిందితులకు జగన్ అండదండలా? నాడు ఎంపీగా ఉన్నప్పుడు అప్పటి అధికారి సునీల్‌కుమార్‌తో నన్ను కస్టడీలో కొట్టించింది జగనే. ఆయన్ను చూసి జాలిపడటం తప్ప ఇంకేమీ చేయలేం అని రఘురామ ఎద్దేవా చేశారు. అరాచకాలు చేసినవారికి జగన్ మద్దతివ్వడం దారుణమని చెప్పారు. డాక్టర్ సుధాకర్‌ను జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. తనకు ఓటేయని ప్రజలపై వైసీపీ వెన్నుపోటు- దినోత్సవం చేస్తోందని ధ్వజమెత్తారు. హెల్త్ కార్డ్ కోసం కొంతమంది ద్రువపత్రాలు ఇచ్చి మరీ తెల్లరేషన్ కార్డు తీసుకుంటున్నారని.. అలా చేయొద్దని రఘురామకృష్ణంరాజు కోరారు. హెల్త్ కార్డ్ ఉన్న ప్రతి పౌరుడికి రూ. 25 లక్షలు కవరయ్యేలా చూడాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోందని రఘురామకృష్ణరాజు చెప్పారు. ముందు తమ కమిటీ రిపోర్ట్‌ని అసెంబ్లీ స్పీకర్‌కు ఇస్తామని వెల్లడించారు. అవసరం లేకుండా కొంతమంది రేషన్ తీసుకోవడం వల్లే బియ్యం స్మగ్లింగ్ జరుగుతుందని అన్నారు. ఇప్పుడు కోటి 40 లక్షల మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని వివరించారు. ఏపీలో మొత్తం కోటి 70 లక్షల కుటుంబాల్లో.. కోటి 40 లక్షలు బీపీఎల్ కిందే ఉన్నారనే విషయాన్ని నమ్మడం కష్టమని అన్నారు. రేషన్ అవసరం లేని వారు స్వచ్ఛందంగా ముందుకు వస్తే వారికి హెల్త్‌కార్డ్‌లో భాగంగా రూ. 25 లక్షలు కవరయ్యేలా చేస్తామని వివరించారు రఘురామకృష్ణంరాజు.ఏపీ ప్రభుత్వం రేషన్‌కు రూ.5, 100 కోట్లు- ఇస్తోందని.. ఇందులో రూ. 2000 కోట్లు- రేషన్‌లో మిగిలితే ఆ మొత్తం విద్యాశాఖకు ఖర్చు పెడితే నాణ్యమైన విద్య లభిస్తుందని రఘురామకృష్ణంరాజు వ్యాఖ్యానించారు. హెల్త్ కార్డ్, రేషన్ కార్డు, పెన్షన్ కార్డులను వేర్వేరుగా ఇస్తే ఎలా ఉంటుందనే విషయాన్ని తమ కమిటీ- ఆలోచించిందని చెప్పారు. ఈ విషయాన్ని అసెంబ్లీ స్పీకర్ ద్వారా ఏపీ ప్రభుత్వానికి అందించాలని నిర్ణయించామని తెలిపారు. 15 రోజులకు ఒకసారి తమ కమిటీ సమావేశం అవ్వాలని నిర్ణయించామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వంలో పిటీ-షన్ కమిటీ- ఒక్కసారి కూడా సమావేశం కాలేదని అన్నారు. రేషన్ అవసరం లేకపోతే ఆ మేరకు నగదు బదిలీపై చర్చిస్తున్నామని తెలిపారు. కోటి 46 లక్షల రేషన్ కార్డులకు నగదు ఇస్తే ధాన్యం ఎవరు కొంటారని ప్రశ్నించారు. బియ్యం ఇవ్వకుండా డబ్బులు ఇస్తే ధాన్యం కొనరా అని అడిగారు. రేషన్ షాప్‌లో రేషన్ మాత్రమే కాకుండా అన్ని ప్రొవిజన్లు ఉండేలా చూసే ఆలోచన కూడా ఉందని అన్నారు. ఇప్పుడు అవసరం ఉన్న వారికి రేషన్ ఇంటి డెలివరీ అవుతుందని రఘురామకృష్ణంరాజు పేర్కొన్నారు.

## అన్ని ప్రాంతాల్లో సమగ్రాభివృద్ధి

విజయవాడ, సమాజంలో అన్ని తరగతుల ప్రజలు, వివిధ సామాజిక వర్గాలు అభివృద్ధి చెందితే సమ్మిళిత అభివృద్ధి అవుతుంది. అన్నివర్గాల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి. ముఖ్యంగా కేవలం పెన్షన్ల పంపిణీ, కిలో రూపాయి బియ్యం వంటివే అభివృద్ధి కావు. ఇవి ఓ రకంగా అభివృద్ధిని దెబ్బతీసేవిగానే చూడాలి. సంక్షేమంతో పాటు అభివృద్ధి జరిగినప్పుడే ఆర్థిక పురోగతి సాధ్యం. ఆంధ్రప్రదేశ్‌లో 17 శాతం దళితులు, 6 శాతం గిరిజనులు, 9 శాతం మైనారిటీలు, 47 శాతం బి.సిలు ఉన్నారు. సబప్లాన్ ఉన్నప్పటికి దళితులు, గిరిజనుల అభివృద్ధి ఆశించిన విధంగా లేదు. డెల్టా ప్రాంతాలలో దళితులకు కనీసం స్మశానాలు కూడా లేని ఎన్నో గ్రామాలు ఉన్నాయి. గిరిజన ప్రాంతాలలో వైద్య సదుపాయాలు అందక కిలోమీటర్ల దూరం నడచి వెళుతున్నారు. ఇవన్నీ పట్టింపులేని అంశాలుగా మారాయని లెఫ్ట్ నేతలు మండిపడుతున్నారు. ÷ూష్ట్రంలో సహజ వనరులను ఉపయోగించుకొని సుస్థిర అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని సిపిఐ నేత రామకృష్ణ అన్నారు. సహజ వనరులు దోపిడీ చేయడానికి అభివృద్ధి పేరుతో పర్యావరణ విధ్వంసానికి ప్రయత్నం జరుగుతున్నది. రాష్ట్రంలో కడప జిల్లాతో సహా అనేక ప్రాంతాలలో జరుగుతున్న మట్టి,యేరునియం తవ్వకాలు దీనికి ఒక ఉదాహరణ. ఉత్తరాంధ్రలో బాక్సైట్ గనులను దోపిడీ చేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారు. ఇసుక మాఫియా ప్రకృతిని, నదులను నాశనం చేస్తున్నది. అటవీ ప్రాంతాన్ని విధ్వంసం చేస్తున్నారు. రాష్ట్రంలో అటవీ ప్రాంతం 19 శాతం మాత్రమే ఉన్నది. పర్యావరణ సమతుల్యానికి 33 శాతం అడవులు అవసరం. ప్రకృతి వనరులను కాపాడుకొంటూ భావితరాలకు ఉపయోగపడే విధంగా సుస్థిర అభివృద్ధి కొనసాగించాలి. భూసమస్యలపై నియమించిన కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు అమలు జరగలేదు. భూ కేంద్రీకరణ కొనసాగుతూనే ఉన్నది. భూ పంపిణీ గురించి ప్రభుత్వాలు మాట్లాడడం లేదు. ల్గ÷తు ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. ఆత్మహత్యలు చేసుకున్న వారిలో కౌలు రైతులే ఎక్కువ. 2011లో చేసిన కౌలు రైతుల రక్షణ చట్టం కౌలు రైతుల ప్రయోజనాలను కాపాడలేక పోయింది. భూయజమానులు కౌలు రైతులతో రాత పూర్వక ఒప్పందానికి సిద్ధంగా లేరు. రైతు భరోసా పథకం కూడా కౌలు రైతులకు ఉపయోగకరంగా లేదు. దళితులు, గిరిజనులు మొదలగు సామాజిక వర్గాల అభివృద్ధి భూ సమస్యతో ముడిపడి ఉన్నది. విద్యారంగంలో రెండు సమాంతర వ్యవస్థలు కొనసాగుతున్నాయి. బడికి వెళ్లే 70 లక్షల మంది పిల్లలలో 38 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలలో, 32 లక్షల మంది ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్ట పరచాలి. 'అమ్మ ఒడి' వంటి పథకాలు విద్యా రంగంలో మౌలిక మార్పులకు దోహదపడవు. ఉన్నత విద్యారంగం, ఇంటర్ విద్యను మార్కెట్ శక్తుల నుంచి విముక్తి చేయాలన్న సూచనలు ఉన్నాయి. వైద్య, ఆరోగ్య రంగంలో రాష్ట్రంలో 1134 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 21 బోధన ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు పని చేస్తున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులలో మౌలిక వసతులు, డాక్టర్ల కొరత సమస్యలు వున్నాయి. ఆరోగ్యశ్రీ ఉన్నప్పటికీ ప్రజలకు ఉపశమనం లేదు. ప్రభుత్వం ఆస్పత్రులను పటిష్ట పరచాల్సి ఉంది. ÷ూష్ట్రంలో సమగ్రాభివృద్ధి సాధించాలంటే వివిధ ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలి.

## తొలకరితో సాగుకు రైతుల సన్నద్ధం

కర్నూలు,ఖరీఫ్ సీజన్ ఈ నెల నుంచే ప్రారంభం అవుతుంది. తొలకరి వర్షాలు పడడంతో రైతులు ఖరీఫ్ సేద్యాన్ని ప్రారంభించేందుకు రంగంలోకి దిగారు. ఇంకా ధాన్యం అమ్ముడు పని రైతులు అలు అసవ్థలు పడుతూనే కొత్త సాగుకు సిద్ధపడుతున్నారు. పంటల సాగు నిమిత్తం పెట్టుబడుల కోసం రైతుల వేట ప్రారంభం అవుతుంది. ఖరీఫ్ సీజన్ ఒకే సారి ప్రారంభం కావడంతో రైతులకు ఏటా భారం పడుతుంది. వ్యవసాయానికి సంబంధించి జూన్ నెల రైతులను కలవర పెడుతుంది. ఖరీఫ్ సీజన్ ఈ సమయంలోనే ప్రాంభం అవుతుంది. తొలకరి చినుకుల రాకతో పొలం పనులు ప్రారంభం అవుతాయి. ఇప్పటికే కురిసిన ముందస్తు వర్షాలతో రైతులు వేసవి దుక్కుల పనుల్లో నిమగం అయ్యారు. రాయలసీమలో సబ్సిడీ వేరుశనగ విత్తనకాయలకు సంబంధించి రిజస్ట్రేషన్

# విద్య హక్కా.. అమ్మకానికి కొనే వస్తువా?

హైదరాబాద్,ఒక దేశం పురోగతిని నిర్ణయించే అత్యంత కీలకమైన అంశం.. 'విద్య'. కానీ, ఆ విద్యే ఇప్పుడు పేదలపై పెనుభారం అవుతోంది. ప్రతి ఏడాది రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభం అనగానే ప్రారంభమయ్యే ఫీజుల దండయాత్ర, నిబంధనలు లెక్కచేయని ప్రైవేట్ స్కూళ్ల వ్యవహారం ఒక క్రమంగా ఏర్పడిన విద్యా వ్యాపార మాఫియా రూపాన్ని స్పష్టంగా చూపుతోంది. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం అసమర్థతతోనే కాదు, అమాయకత్వంతోనూ విలవిల్లాడుతున్నారు. సమాజం నడిచే దారిలో అంధకారపు గోడలా నిలిచిన ఈ విద్యా దోపిడీ ప్రభుత్వ అధికారుల మౌనంతో మరింత బలపడుతోంది. విద్యను వాణిజ్యమయ్యే చీకటి గుహల నుంచి వెలికి తీయాల్సిన బాధ్యత మనందరిదీ.నిబంధనలు ఉన్నా, నిబంధించే వాళ్లే లేరనే అసహాయత తల్లిదండ్రుల కన్నీళ్లలో ప్రతిబింబిస్తోంది. 'విద్యా హక్కు చట్టం' ఉన్నా, ఆ హక్కు కేవలం పుస్తకాలకే పరిమితమైంది. ప్రస్తుతం విద్య, హక్కుగా కాకుండా, ధనవంతులకు మాత్రమే దక్కే విలాస వస్తువుగా మారిపోయింది. ఈ నేపథ్యంలో, ప్రశ్నించాల్సిన సమయం ఇదే.. ప్రజలు మేలుకోవాల్సిన వేళ ఇదే. విద్యను వాణిజ్యపు చీకటి గుహల నుంచి వెలికితీయాల్సిన బాధ్యత మనందరిదీ. ఎందుకంటే.. విద్య విక్రయించేది కాదు వికాసించాల్సింది! ఈ తతంగం ప్రతియేటా పునరావృతమవుతూనే ఉంది. దీన్ని తక్షణం చట్ట పరంగా, ప్రజాపరంగా, నైతికంగా అణిచివేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పునరావృతమవుతున్న విద్యా దోపిడీ..

కేవలం విద్యా సంవత్సర ప్రారంభంలో కొద్ది రోజుల పాటు మాత్రమే విద్యార్థి సంఘాలు నిరసనలు చేస్తూ కనిపిస్తాయి. అవి చాలావరకు సంక్షిప్త నిరసనలూ, తాత్కాలిక ఒప్పంద చలనాలుగా మారిపోతూ, మౌలికంగా వ్యవస్థను ఎదిరించలేకపోతున్నాయి. తల్లిదండ్రుల ఆర్థిక బంధనాలు, నిస్సహాయత ఇవన్నీ కలిసి ఒక నాటకంలా ప్రతి సంవత్సరం జరుగు తున్నాయి. ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండటంతో, ప్రైవేట్ యాజమాన్యాల ఇష్టారాజ్యమే చెల్లుతోంది. నాణ్యతా ప్రమాణాలెరుగని స్కూల్లు ఒలింపియాడ్, టెక్నో, ఈ-టెక్నో, ఇంటర్నేషనల్ వంటి ఆర్భాట పదాలతో తల్లిదండ్రులను మభ్యపెడుతూ, తమ పాఠశాలల్లోనే పుస్తకాలు, యూనిఫామ్స్, రవాణా ఫీజులు, స్టేషనరీని అధిక ధరలకు విక్రయిస్తూ దోపిడీకి పాల్పడుతున్నాయి. ప్రతి సంవత్సరం ఈ అన్యాయపు తతంగం ఒక నిశ్చల దృశ్యంగా పునరావృతమవుతూనే ఉంటుంది. సమాజంలో మేధావులు, మానవ హక్కుల వేత్తలు నిర్లక్ష్యం చేయడం వల్ల ఫీజు దోపిడీ ఎటువంటి అడ్డుకట్ట లేకుండా విస్తరిస్తోంది. ఇది ఒక 'విద్యా అత్యాచారం' మాత్రమే కాదు. సమాజ హక్కుల పట్ల నిర్లక్ష్యం, ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనం.

విద్య హక్కా.. అమ్మకానికి కొనే వస్తువా?

విద్య, ఆర్థిక సామర్థ్యంగా కొనుగోలు చేసే వస్తువు కాదు. ఇది ప్రతి పౌరుడి మౌలిక హక్కు. మన భారత రాజ్యాంగం ఆర్టికల్ 21%ూ% ద్వారా 6%-%14 ఏళ్ల పిల్లలందరికీ ఉచిత, తప్పని సరి విద్యను హామీ ఇస్తోంది. అయినా, ప్రస్తుత పరిస్థితుల్లో ఇది కేవలం 'కాగితపు హక్కు'గా మిగిలిపోతోంది. ప్రత్యేకించి తెలంగాణలో ప్రతీ విద్యా సంవత్సరం ప్రారంభం వేళ ప్రైవేట్ పాఠశాలలు





చేసే ఫీజు దోపిడీ, నిబంధనల ఉల్లంఘన, అధిక ధరల పుస్తకాలు, యూనిఫాంల పేరుతో జరుగుతున్న వ్యాపారం ఇవన్నీ మౌలిక విద్యా హక్కుకే సవాలు విసురు తున్నాయి. ఈ పరిస్థితులపై స్పందించకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రభుత్వం విద్యను వాణిజ్య మాఫియాల చేతుల్లో పెట్టేసినట్టే. నాణ్యత, సమానత్వం, సామర్థ్యానికి బదులు ఇప్పుడు స్కూల్ ఎంపిక 'ధన సామర్థ్యం' ఆధారంగా మారిన దుస్థితి ఏర్పడింది. దీన్ని ప్రశ్నించకపోతే, ఆర్థికంగా వెనుక బడిన తరగతులు విద్య నుండి పూర్తిగా తప్పించబడే ప్రమాదం ఉంది. విద్యను హక్కుగా కాక, ఖరీదైన వస్తువుగా మారుస్తున్న ఈ వ్యవస్థపై చర్చలు జరగడం లేదు.

ప్రభుత్వ నియంత్రణ అవసరం!

తెలంగాణలో ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడీ, నిబంధనల ఉల్లంఘనలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా, నిస్సహాయంగా వ్యవ హరిస్తోంది. అనుమతుల లేకుండా ఫీజుల వసూలు, గుర్తింపు నిబంధనల ఉల్లంఘనపై చర్యల్లో వైఫల్యం కనిపిస్తోంది. అధికారులు జారీ చేసిన నోటీసులు అమలుకాక, డీఈఓ, ఆర్‌జేడీ స్థాయిలో పర్యవేక్షణ తక్కువగా ఉంది. ప్రభుత్వ పాఠశాలలు బలహీనంగా ఉండటంతో తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలవైపు మొగ్గుతున్నారు. మౌలిక వసతులు, బోధన నాణ్యత, భద్రతలో ప్రభుత్వ పాఠశాలలు పోటీ చేయలేకపోతున్నాయి. ప్రభుత్వం విద్యను హక్కుగా కాపాడకుండా, వాణిజ్య వస్తువు గా మలచడంపై విమర్శలు వస్తున్నాయి. 2017లో ఏర్పాటైన %ూ-ాఖీ=జ% నివేదికలు అమలు కావడం లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అధిక ఫీజుల నియంత్రణకు పూర్తి అధికారాలతో కమిషన్ ఏర్పాటు చేయాలి. విద్యాహక్కు చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలి. ప్రభుత్వ పాఠశాలలను బలపరచాలి. పాఠశాలలపై పబ్లిక్ ఆడిట్, పారదర్శకత పెంచాలి. ప్రత్యేక విద్యా మానిటర్‌లతో పాటు డీఈఓ, ఆర్‌జేడీలు పర్య వేక్షణను పటిష్టంగా నిర్వహించాలి. తరచూ ఆడిట్‌లు, ఫీజు సమీక్షలు జరపాలి. ఫీజు లెక్కలను ప్రతినెలా బ్యాలెన్స్ షీట్ రూపంలో ప్రభుత్వానికి అందించేలా చేయాలి. అన్ని జిల్లాల్లో ప్రత్యేక ఫిర్యాదుల కేంద్రాలు, ఆన్‌లైన్ పోర్టల్ ఏర్పాటు చేయాలి. పేరెంట్ ఆన్ బోర్డింగ్ కమిటీలు ఉండాలి. ఉల్లం ఘనలు, దోపిడీపై శిక్షార్హ చర్యలు, లైసెన్స్ రద్దు చేపట్టాలి. విద్యారంగానికి ప్రత్యేక న్యాయవ్యవస్థ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ బాధ్యత విషయంలో ప్రజా ఉద్యమం, న్యాయ ఒత్తిడి, శాసన మార్గాల ద్వారా ఒత్తిడి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# సంయమనం అవసరం...




న్యూఢిల్లీ,నెత్తురు చిందకుండా, నష్టం జరగకుండా యుద్ధం సాగుతుందనీ, ముగుస్తుందనీ ఎవరూ అనుకోరు. ప్రత్యర్థిని చిత్తు చేద్దామని ఇరుపక్షాలూ విశ్వప్రయత్నం చేస్తాయి. కానీ అనేక కారణాలవల్ల ఎవరో ఒకరినే విజయం వరిస్తుంది. ఇందులో సరైన అంచనాలకు రాలేకపోవటం దగ్గరనుంచి స్థానిక వాతావరణ స్థితిగతుల వరకూ చాలా వుంటాయి. ఈ సంగతి తెలిసి కూడా మన విపక్షాలు, ప్రత్యేకించి కాంగ్రెస్ మొన్నటి 'ఆపరేషన్ సిందూర్'లో మనకు కలిగిన నష్టాలగురించి వెంటనే వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నాయి. యాదృచ్ఛికంగానే కావొచ్చుగానీ... మన రక్షణ దళాల చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ శనివారం సింగపూర్‌లో మాట్లాడుతూ మన దళాలు చేసిన కొన్ని 'వ్యూహాత్మక తప్పిదాల' కారణంగా జెట్ విమానాలు కోల్పోయామని చెప్పటం వివాదాస్పదమైంది. ఆ అంశాన్ని ప్రభుత్వ పెద్దలకు వదలటం లేదా వారితో చర్చించి ఎప్పుడు ఏ విధంగా చెప్పాలో సలహా తీసుకోవటం సరైన విధానం. విదేశీ గడ్డపై చెప్పటమైతే ఎంతమాత్రమూ సరికాదు. పైగా ఆయన సింగపూర్ వెళ్లింది ఏటా జరిగే అంతర్ ప్రభుత్వాల భద్రతా వ్యవహారాలపై నిర్వహించే 'షాంగ్రీ లా డైలాగ్' కోసం. అందులో పాకిస్తాన్ త్రివిధ దళాల చీఫ్ కూడా పాల్గొన్నారు. ఒకపక్క మన ఎంపీల అఖిలపక్ష బృందాలు పాకిస్తాన్ ఆగడాల గురించీ, వాటిని నిలువరించక తప్పని స్థితి గురించీ వివరించటానికి వేర్వేరు దేశాల్లో పర్యటిస్తున్నాయి. కనుక జనరల్ చౌహాన్ ప్రకటన ఏ రకంగా చూసినా సమయం, సందర్భం లేనిది. కొందరు మాజీ సైనికాధికారులూ, నిపుణులూ చెప్పినట్టు పాకిస్తాన్‌కు మన దళాలు కలిగించిన భారీ నష్టంతోపాటు దీన్నీ చెప్పివుంటే ఇంత వివాదమయ్యేది కాదేమో! గత నెల 7 నుంచి పదో తేదీ వరకూ సాగించిన దాడుల్లో మన నష్టం ఏపాటో చెప్పాలని విపక్షాలు కోరుతున్నాయి. దాడి చేయటానికొచ్చిన రఫేల్ యుద్ధ విమానాలను కూల్చేశామని పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన ప్రచారం ఆధారంగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ ఈ డిమాండ్ మొదలుపెట్టారు. మన సైనిక దళాలు సాధిస్తున్న విజయాలను ఎన్డీయే ప్రభుత్వం తన సత్తాకు ప్రతీకగా చెప్పుకోవటాన్ని నిరోధించేందుకు విపక్షాలు ఈ ప్రయత్నం చేసివుండొచ్చు. కానీ ఎప్పుడు ఎక్కడ ఎలా దాడిచేయాలనే అంశాలను పూర్తిగా త్రివిధ దళాలకు అప్పగించాక వాటిపై అనుకూలంగా లేదా వ్యతిరేకంగా మాట్లాడటం ఎవరు చేసినా తప్పే. యుద్ధంలో తొలి క్షతగాత్ర సత్యమేనంటారు. ఎందుకంటే అవతలి పక్షాన్ని చావుదెబ్బ తీశామని, అనేకమంది శత్రు సైనికుల్ని హతమార్చామని, కీలక స్థావరాలు ధ్వంసం చేశామని ప్రభుత్వాలు చెప్పటం ప్రపంచంలో ఎక్కడైనా వున్నదే. యుద్ధం ముగిసిన కొన్నాళ్లకుగానీ వాస్తవ గణాంకాలు బయటకు రావు. మన విపక్షాలు అంతవరకూ ఆగలేకపోయాయి. పాక్ మీడియా వార్తల్ని విశ్వసించి మన ప్రభుత్వాన్ని నిలదీయటం మొదలుపెట్టాయి. ఇదంతా రాజకీయంగా బీజేపీకి లాభిస్తుందన్న ఆందోళనే దీనికి కారణం. ఎప్పుడూ లేనివిధంగా 'ఆపరేషన్ సిందూర్' సమయంలో సామాజిక మాధ్యమాల్లో, చానెళ్లలో మన సేనలు పాకిస్తాన్ నగరాలను నేలమట్టం చేయటం మొదలుకొని పలు విజయాలు సాధించినట్టు ప్రచారం సాగింది. ఇదెంత ముదిరిందంటే... ఒక దశలో మన ప్రభుత్వం ఖండించాల్సి వచ్చింది కూడా. మరోపక్క యుద్ధంవల్ల కలిగే అనర్థాల గురించి చెప్పిన మాజీ సైనికాధికారులనూ, వారి కుటుంబసభ్యులనూ దూషించటం, ఉగ్రవాదుల దుర్మార్గానికి భర్తను కోల్పోయిన యువతి ముస్లింలపై ద్వేషం వద్దని అన్నందుకు ఆమెను దుర్భాషలాడటం వంటి వైపరీత్యాలూ చోటుచేసుకున్నాయి. కొందరైతే దాడులు నిలిపేస్తున్నట్టు ప్రకటించిన మన విదేశాంగ శాఖ కార్యదర్శిపైనా, ఆయన కుటుంబసభ్యులపైనా నోరుపారేసుకున్నారు. యుద్ధకాలంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఇచ్చే సూచనలనూ, సలహాలనూ పాటించటం తప్ప ఉన్మాదం ఆవహించినట్టు ఊగిపోవటం సరైంది కాదు. ఇందువల్ల మన జవాన్లకు వీసమెత్తు ఉపయోగం లేదు సరికదా... ప్రజల్లో తప్పుడు భావాలు వ్యాప్తి చెందే ప్రమాదం వుంటుంది. దాడులు ఎప్పుడు మొదలెట్టాలో, ఎప్పుడు ఆపాలో, ఏ దశలో ఏం చేయాలో నిర్ణయించటానికి ప్రభుత్వం ఉన్నప్పుడు గుంపులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించటం అనర్థదాయకం.చౌహాన్ చెబుతున్న ప్రకారం నాలుగు రోజుల దాడుల్లో తొలి రెండు రోజులూ మనకు నష్టం వాటిల్లింది. వెంటనే లోపాలు గుర్తించి సరిచేసుకోవటం పర్యవసానంగా ఆ తర్వాత మన జెట్ విమానాలు శత్రు స్థావరాలను ధ్వంసం చేయగలిగాయని ఆయన అన్నారు. ఏ లోపమూ చోటుచేసుకోకుండా, ఏ నష్టమూ జరగకుండా మనం కోరుకున్న ప్రకారం అంతా జరిగిపోవాలనుకునేవారికి ఇది నిరాశ కలిగించవచ్చు. బీజేపీ అగ్ర నాయకులంతా ఈ విజయాలను తమ వ్యక్తిగత ఖాతాలో వేసుకోవటం కాంగ్రెస్ పార్టీకి కంటగింపు కావొచ్చు. కానీ దేశ రక్షణకు సంబంధించిన అంశాల్లో సంయమనం పాటించటం అందరి బాధ్యత. దాడులు ప్రారంభించటానికి ముందు అఖిలపక్ష సమావేశం నిర్వహించి వారి మద్దతు కోరిన ప్రభుత్వం ముగించటానికి ముందు కూడా ఆ పనే చేసివుంటే బాగుండేది. కనీసం మన దళాలు సాధించిన విజయాలు, మన నష్టాల గురించి ఈ నెల్నాళ్లలోనైనా అఖిలపక్షం నిర్వహిస్తే సమస్య తలెత్తేది కాదు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఈ తరహా ఉదంతాలు ఇకపై పునరావృతం కాకూడదనుకుంటే కేంద్రం ఆ పని చేయాలి. అందులో అధికార, విపక్షాల వ్యవహారశైలి గురించీ, కొన్ని శక్తులనుంచి అతిగా వచ్చిన స్పందనల గురించీ తన వైఖరేమిటో చెప్పాలి. కష్టకాలంలో సంయమనం పాటించటం ఎంత ముఖ్యమో వివరించాలి.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసు..తాపీమేస్త్రీ నాగరాజుకు 20 ఏళ్ల జైలు

హైదరాబాద్, సరూర్‌నగర్ పీఎస్‌లో నమోదైన మైనర్ బాలికపై అత్యాచారం కేసులో రంగారెడ్డి కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి రంగారెడ్డి జిల్లా కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రామచంద్రాపురానికి చెందిన దర్శనం నాగరాజు.. అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఉంటూ తాపీమేస్త్రిగ్రా పనిచేసేవాడు. సరూర్‌నగర్ పరిధిలో ఉండే మైనర్ బాలికను 2024లో పెళ్లి పేరుతో తీసుకెళ్లి పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. పోక్సో యాక్ట్‌తో పాటు చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసిన సరూర్‌నగర్ పోలీసులు నాగరాజును అరెస్టు చేసి జైలుకు తరలించారు. దర్యాప్తు త్వరితగతిన పూర్తిచేసిన విచారణాధికారి సైదిరెడ్డి... కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన రంగారెడ్డి జిల్లా ఫాస్ట ట్రాక్ కోర్టు.. నాగరాజుకు 20 ఏళ్ల జైలుశిక్ష, రూ.20వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. బాధితురాలికి రూ.6 లక్షల పరిహారం ప్రకటించింది. కేసు నమోదైన అనతి కాలంలోనే నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన విచారణాధికారి, న్యాయవాదులు, కోర్టుకు.. బాధిత కుటుంబసభ్యులు

## అమెరికాలో ఇబ్బంది పడితే చెప్పండి

హైదరాబాద్,అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయసహాయం అందించేందుకు బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామని తెలిపారు. అమెరికా వచ్చిన విద్యార్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే అతనితోపాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురవుతుంద న్నారు చెప్పారు. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. అయితే విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను, అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసులుకోవాలని సూచించారు. స్థానిక చట్టాలతో పాటు- ఇక్కడి పరిస్థితులను ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. అమెరికాలోని డాలస్ పర్యటనలో ఉన్న కేటీఆర్.. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. వర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా సమాజంలో, ప్రపంచంలో మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రయత్నం చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఆవిష్కరణలు వస్తున్నాయన్న కేటీఆర్, ఇన్నోవేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడి రాణించాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికాలోని ఉన్నత విద్యా సంస్థల్లో చదువుతున్న భారతీయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. రిస్కు తీసుకున్నప్పుడు మాత్రమే కలలు సాకారం అవుతాయి అనడానికి కేసీఆర్ జీవితమే సాక్ష్యమని చెప్పారు. అమెరికా పోవాలన్నా, చదువు కోవాలన్నా ఎన్నో వ్యయ ప్రయాసలకు గురయ్యే వాళ్లమన్న కేటీఆర్.. ప్రపంచం వేగంగా మారిపోయి ఇప్పుడు అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. దాంతోపాటే అమెరికా విద్య కూడా అనేక మందికి అందుబాటులోకి వచ్చిందన్నారు. కేవలం ర్యాంకుల కోసమో, గ్రేడ్ల కోసమో కాకుండా జీవితంలో సాధించాల్సిన ప్రధాన లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. చూస్తుండగానే మనిషి జీవితంలో 50 ఏండ్లు పూర్తవుతాయని ఇంత స్వల్ప కాలంలోనే తమ కలలు, ఆకాంక్షలను అందిపుచ్చుకోవాలన్నారు. లక్ష్యం వైపు సాగే క్రమంలో అవరోధాలు ఎదురైనా, మనతోనే ఉన్న వ్యక్తులు వెనక్కి లాగినా నిబద్ధతతో ముందుకు పోవాలని చెప్పారు. రాజకీయాల్లో చిన్న వయసుగా పరిగణించే నాలుగు పదుల వయసులో పదవులను త్యాగం చేశారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం ఉద్యమం మొదలుపెట్టిన రోజు అనేకమంది ఆయనను అవహేళన చేశారని తెలిపారు. కానీ 14 సంవత్సరాల నిరంతర పోరాటం తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నప్పుడు సమాజంలోని ప్రతి ఒక్కరు కేసీఆర్‌పై ప్రశంసల కురిపించారని చెప్పారు. అమెరికాలో చదువుకుని ఇండియాకి తిరిగి వచ్చి కంపెనీలు ప్రారంభించాలని విద్యార్థులను కోరారు. మనదేశంలో ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ అనేక అవకాశాలు కూడా ఉన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మేథోవలస (ఇసశ ఉసశ) మన దేశానికి పెను సవాలుగా మారిందని చెప్పారు. దేశాభివృద్ధిలో, తెలంగాణ అభివృద్ధిలో విదేశాల్లో చదువుకుంటున్న యువత భాగం కావాలని పిలుపునిచ్చారు. ఇకపోతే అక్కడ తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దీనిలో భాగంగా డాలస్‌లో అమెరికాలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని సందర్శించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా భారతీయులందరినీ గాంధీ సమాయత్తం చేశారన్నారు. బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి దేశాన్ని విడిపించి స్వాతంత్య్రం తీసుకొచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా నేటికీ గాంధీని ప్రశంసిస్తూనే ఉంటారని చెప్పారు. అలాంటి విశ్వనాయకుడి విగ్రహాన్ని ఇంత పెద్ద ఎత్తున డాలస్‌లో నెలకొల్పడంలో మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ప్రసాద్ తోటకూర, కార్యవర్గ సభ్యుల కృషిని కేటీఆర్ అభినందించారు.

## ప్రజలంటే జగన్‌కు అసహ్యం

అమరావతి,గంజాయి వ్యాపారులు, డ్రగ్ డీలర్లు, బ్లేడ్ బ్యాచ్‌లకు జగన్‌ను గౌరవ అధ్యక్షుడిగా నియమిస్తే బాగుంటుందేమో అని పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు ఎద్దేవా చేశారు. గంజాయి అమ్మడం, ఆడపిల్లలను వేధించడం నేరం కాదన్నట్లుగా జగన్ మాటలు ఉన్నాయన్నారు. తాజాగా జగన్ వ్యాఖ్యలపై స్పందించారు. గతంలో మతాల మధ్య విభేదాలు రెచ్చగొట్టారన్నారు. ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వని ప్రజలంటే జగన్ కి కోపం రోజురోజుకూ పెరిగిపోతోందని ఆరోపించారు. ప్రజల పట్ల జగన్మోహన్ రెడ్డికి విపరీతమైన అసహ్యం కలుగుతోందని విమర్శించారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తి రౌడీ షీటర్లు, చైన్ స్నాచర్లు, బ్లేడ్ బ్యాచ్‌లు, గంజాయి వ్యాపారులకు మద్దతు ఇవ్వడం ఏమిటి? సభ్య సమాజం ఏమనుకుంటుందనే కనీస ఆలోచన జగన్‌కు లేదని మండిపడ్డారు. సమాజానికి ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నాడని ప్రశ్నించారు. జగన్‌కు రాజకీయ భవిష్యత్తు లేదని.. ప్రజాసేవకు పనికిరాడని ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు విమర్శించారు.రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల మద్యం కుంభకోణం జరిగింది. జగన్ సహచరులు, అనుచరులు, బంధువులు, మిత్రులు రాష్ట్రాన్ని దోచేశారు. కొందరు జైళ్లకు వెళ్తున్నారు. ఈ నేరాలకు సంబంధించిన ఆధారాలు అన్ని తాడేపల్లి ప్యాలెస్ వైపు చూపిస్తున్నాయి. తన పాలనలో జరిగిన నేరాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు జగన్ చౌకబారు ఎత్తుగడలు వేస్తున్నారు. పోలీసులపై హత్యాయత్నం చేస్తే వారిని సమర్థించారు. తెనాలిలో పోలీసులు వల్ల పెద్ద నేరం జరిగినట్లు- మాట్లాడి, రౌడీలను పొగడడం జగన్‌కు సంస్కారం లేని తనాన్ని చూపిస్తుంది. గంజాయి విక్రయం, ఆడపిల్లల వేధింపు నేరాలు కాదన్నట్లు- ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. చీరాలలో కిరణ్ కుమార్ అనే వ్యక్తిని మాస్క్ పెట్టుకోలేదని కొట్టి చంపారు. డాక్టర్ సుధాకర్‌ను మాస్క్ అడిగినందుకు నడిరోడ్డుపై దాడి చేసి చంపారు. గురజాలకు చెందిన దోమతోటి విక్రమ్‌ను హైదరాబాద్ నుంచి పిలిపించి వైసీపీ గూండాలు హత్య చేశారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజుని పోలీసులు కిరాతకంగా వేధించారు. ఇసుక దందా గురించి ప్రశ్నించిన వరప్రసాద్‌ను పోలీస్ స్టేషన్‌లో శిరోముండనం చేసి అవమానించారు. ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్ సుబ్రమణ్యంను హత్య చేసి, శవాన్ని డోర్ డెలివరీ చేశారు, కేసు పట్టించుకోలేదు. ప్రజలకు శాంతి భద్రతలు కల్పించడం, ఆడపిల్లల రక్షణ, గంజాయి నిర్మూలన కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. అయితే, జగన్ ఈ ప్రయత్నాలను అడ్డుకుంటు-న్నారు. గతంలో మతాల మధ్య, ఇప్పుడు కులాల మధ్య విభేదాలు రెచ్చగొడుతున్నారు. విజయసాయి రెడ్డి వంటి పాత ముద్దాయిలు పక్కకు వెళ్లిపోయారు, కొత్త వారిని చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే కుట్రలు, కుయుక్తులతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

## హరీష్ వ్యాఖ్యలను ఖండించిన మంత్రి జూపల్లి

హైదరాబాద్, మిస్ వరల్డ్ పోటీలకు చాలా దేశాలతో పోటీపడి హైదరాబాద్ అవకాశం దక్కించుకుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. దీనిపై బిఆర్ఎస్ దుష్ప్రచారం చేయడం దారుణమని అన్నారు. ఈ పోటీలతో తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలు, హస్తకళల గొప్పతనం ప్రపంచానికి తెలిసిందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో జూపల్లి మాట్లాడారు. ఈ సందర్భంగా భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలపై మంత్రి స్పందించారు. భారాస చేసిన ప్రతి ఆరోపణపై బహిరంగ చర్చకు నేను సిద్ధం అని ప్రకటించారు.

# యుద్ధంతో రాజకీయం.. బీజేపీ,కాంగ్రెస్ దొందూ దొందే !




న్యూఢిల్లీ,సున్నితమైన విషయాలపై దేశం మొత్తం ఏకతాటిపై ఉండాలి. ఉంటుంది కూడా. మరి రాజకీయం ఏం చేస్తుంది ?. ఆ ఏకత్వాన్ని ఎప్పటికప్పుడు విభజించడానికి ప్రయత్నిస్తుంది. బాధ్యతగా ఉండాల్సిన రాజకీయ నేతలు ఆ యుద్ధంతో రాజకీయం చేసి.. దేశ ప్రజల మధ్య అనుమానాలను రేకెత్తిస్తూంటారు. శత్రు దేశానికి కొత్త ఆయుధాలు అందిస్తూ ఉంటారు. ఇప్పుడు దేశంలో అదే జరుగుతోంది. బీజేపీ,కాంగ్రెస్ పోటీపడి మరి యుద్ధంతో రాజకీయం చేస్తున్నాయి.

ఆపరేషన్ సింధూర్ మార్కెటింగ్ ప్రారంభించిన భారతీయ జనతా పార్టీ

భారతీయ జనతా పార్టీ ఆపరేషన్ సింధూర్ భారీ విజయం సాధించిందని చెప్పుకుంటూ దేశవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహిస్తోంది. స్వయంగా ప్రధాని మోదీ బహిరంగసభల్లో పాల్గొంటూ.. తన వీరత్వాన్ని చెప్పుకుంటున్నారు. పాకిస్తాన్ తోలు వలిచామని.. పాక్ ఆక్రమిత కశ్మీర్ ను త్వరలో కలిసేపుసకుంటామని ప్రకటనలు చేస్తున్నారు. మోదీతో పాటు బీజేపీ నేతలందరూ ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రకటనలు చేస్తున్నారు. ఆపరేషన్ సింధూర్ మా ఘనతేనని ప్రజల మనసుల్లోకి చొప్పించేందుకు ఏ చిన్న అవకాశాన్నీ వదలడం లేదు.

భారత్ కు జరిగిన నష్టమేంటో చెప్పాలంటున్న కాంగ్రెస్

బీజేపీ ప్రచారంతో కాంగ్రెస్ కు కోపం వస్తోంది. తాము కూడా సంపూర్ణ సహకారం ఇచ్చినా%ౌ% ఆపరేషన్ సింధూర్, సైనిక విజయాలపై రాజకీయ ప్రచారం చేసుకోవడం ఆ పార్టీకి నచ్చలేదు. అందుకే రాఫెల్ జెట్స్ ను భారత్ కోల్పోయిందని.. వేల కోట్లు పెట్టి కొనుగోలు చేసి. ఎంతో గొప్పగా ప్రచారం చేసిన రాఫెల్ జెట్లను భారత్ ఎందుకు కోల్పోయిందో .. ఎన్ని కోల్పోయిందో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. రాహుల్ గాంధీకి తాజాగా రేవంత్ తోడయ్యారు. అయితే వారి వ్యాఖ్యలను బీజేపీ దేశానికి వ్యతిరేకమని ప్రచారం చేస్తోంది. సైన్యం విజయాలను తమ విషయాలుగా చెప్పుకుంటున్న బీజేపీ%ౌ%.జరిగిన నష్టాన్ని చెప్పాలని ప్రశ్నిస్తే.. కాంగ్రెస్ ను పాకిస్తాన్ గాటన పడుతోందని కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తోంది.

యుద్ధం రాజకీయ అంశం కాకూడదు !

దేశానికి సంబంధించిన అత్యంత క్లిష్టమైన వ్యవహారంలో రాజకీయం చేయడం వల్ల దేశానికి ఎలాంటి మేలు జరగదు. పైగా నష్టం జరుగుతుంది. సైన్యం సాధించిన విజయాలు, కోల్పోయిన అంశాల పట్ల వీలైనంత వరకూ గోప్యత పాటించి.. ముందు ముందు వాటి నుంచి సమస్యలు రాకుండా చూసుకోవాల్సి ఉంది. ఇలా రాజకీయాలు చేయడం వల్ల దేశానికి నష్టం జరుగుతుంది.

# రూ.2వేల కుంభకోణం కేసులో మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్‌లకు సమన్లు

న్యూఢిల్లీ,ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నాయకులు మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్ లకు మళ్ళీ కష్టాలు మొదలయ్యేలా ఉన్నాయి. ఢిల్లీ అవినీతి నిరోధక శాఖ అవినీతికి సంబంధించిన ఒక కేసులో ఈ ఇద్దరికీ సమన్లు జారీ చేసింది. విచారణకు హాజరు కావాలని వారికి ఆదేశాలు అందాయి. సత్యేందర్ జైన్ జూన్ 6న హాజరు కావాలి, సిసోడియా జూన్ 9న హాజరు కావాలని ఏసీబీ సూచించింది. ఈ సమన్లు ఆప్ గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణంలో జరిగిన అవినీతి ఆరోపణలకు సంబంధించి జారీ అయ్యాయి.

రూ.2,000 కోట్ల కుంభకోణంపై ఎఫ్ఐఆర్

ఏప్రిల్ 30న ఏసీబీ ఈ ఇద్దరు నాయకులపై 12,748 తరగతి గదుల నిర్మాణంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఆప్ ప్రభుత్వంలో సిసోడియా ఆర్థిక విద్యా శాఖలను పర్యవేక్షించగా.. సత్యేందర్ జైన్ ఆరోగ్యం, పరిశ్రమలు, విద్యుత్, హెూం వ్యవహారాలు, పట్టణాభివృద్ధి, ప్రజా పనుల శాఖల బాధ్యతలు చూసుకున్నారు.ఏసీబీ చీఫ్, జాయింట్ కమిషనర్ మధుర్ వర్మ మాట్లాడుతూ.. ఈ ఎఫ్ఐఆర్ సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ చీఫ్ టెక్నికల్ ఎగ్జామినర్ ఇచ్చిన నివేదిక ఆధారంగా నమోదు చేసినట్లు తెలిపారు. "సీవీసీ నివేదికలో ఈ ప్రాజెక్ట్‌లో అనేక అవకతవకలు ఉన్నాయని స్పష్టంగా చెప్పింది. కానీ ఆ నివేదికను దాదాపు మూడు సంవత్సరాల పాటు బయటికి రాకుండా తొక్కిపట్టారు" అని ఆయన చెప్పారు.

రూ.5 లక్షల పనికి రూ.24 లక్షలు ఖర్చు

ఏసీబీ అధికారుల ప్రకారం.. తరగతి గదులను ఒక చదరపు అడుగుకు రూ.1,200 చొప్పున నిర్మించాల్సి ఉండగా, ఖర్చు దాదాపు రూ.2,292 చదరపు అడుగుకు పెరిగింది. ఇది భారీ అవినీతికి నిదర్శనమని బీజేపీ నాయకులు



ఆరోపిస్తున్నారు. 2019లో బీజేపీ చేసిన ఫిర్యాదులో ఒక్కో తరగతి గది నిర్మాణానికి రూ.24.86 లక్షలు ఖర్చయ్యాయని, ఇది ఢిల్లీలో ఇలాంటి ప్రాజెక్ట్‌లకు సాధారణంగా అయ్యే ఖర్చు (దాదాపు రూ.5 లక్షలు) కంటే చాలా ఎక్కువ అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్‌లో 34 మంది కాంట్రాక్టర్లు పాలుపంచుకున్నారు. వీరిలో చాలా మంది ఆప్ పార్టీకి దగ్గరి సంబంధం ఉన్నవారేనని ఆరోపణలు ఉన్నాయి. బీజేపీ నాయకులు కపిల్ మిశ్రా, హరీష్ ఖురానా, నీలకాంత్ బక్షి గత ప్రభుత్వం మూడు స్కూల్ జోన్‌లలో అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు.

ఆప్ స్పందన

ఈ పరిణామాలపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా మండిపడింది. తమ నాయకులపై కేసులు నమోదు చేయడం రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని, తమను బెదిరించడానికి, భయపెట్టడానికి బీజేపీ ఇలాంటి చర్యలు తీసుకుంటుందని ఆప్ ఆరోపించింది.

# టీడీపీలో పెల్లుబుకుతున్న అసంతృప్తి!

అమరావతి,తెలుగుదేశం పార్టీ అంటేనే క్రమశిక్షణకు మారుపేరుగా చెబుతారు. ఆ పార్టీలో ఎవరూ పెదవి దాటి ఒక్క మాట కూడా వ్యతిరేకంగా మాట్లాడరు. అధినాయకత్వం నిర్ణయమే శిరోధార్యమని అంటారు. కానీ ఇటీవల కాలంలో పార్టీలో నేతల ధోరణి మారుతోంది. ధిక్కార స్వరాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పెద్దలు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన వారు, పార్టీ వల్ల ప్రయోజనాలు పొందిన వారు, పార్టీ విధానాలు పూర్తిగా తెలిసిన వారే ఇపుడు వీధిన పడుతున్నారు. ఇదంతా ఎందుకు అంటే పెద్దలకే ఇపుడు ఇబ్బందులు వచ్చాయి కాబట్టి అని అంటున్నారు. వారి కాళ్ల కిందకే నీళ్లు చేరాయని కూడా చెబుతున్నారు.సీనియర్లుగా దశాబ్దాల పాటు తన నియోజకవర్గాలను ప్రాంతాలను శాసించి మంత్రులుగా పనిచేసిన వారే ఈ రోజు కేవలం సాధారణ ఎమ్మెల్యేలుగా మిగిలిపోయారు. తెలుగుదేశం పార్టీ 2024లో అధికారంలోకి వచ్చాక సీనియర్లు అంతా మంత్రి పదవుల కోసం చాలా ఆశగా చూశారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో చూస్తే చాలామంది సీనియర్లు ఈసారి గెలిచారు. వారిలో కొందరు గతంలో మంత్రులుగా చేసిన వారే. ఆనవాయితీ ప్రకారం అమాత్య కుర్చీ ఈసారి కూడా తమకే దక్కుతుందని ధీమా పడిన వారూ ఉన్నారు.ఇక జీవితకాలంలో ఎన్నో సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా మంత్రి కాలేకపోయామన్న ఆవేదనతో ఉన్నవారూ టీడీపీలో కనిపిస్తారు. వీరంతా కూడా కూటమి మంత్రులం తామేనని చాలా ధీమా పడ్డారు. కానీ జరిగింది వేరు. జూనియర్లకు అందలం ఎక్కించారు, సీనియర్లను అలా పక్కన ఉంచేశారు. ఉత్తరాంధ్రాలో చూస్తే మూడు ఉమ్మడి జిల్లాలలో శ్రీకాకుళం జిల్లాకు రెండు, విజయనగరం జిల్లాకు రెండు మంత్రి పదవులు ఇచ్చిన అధినాయకత్వం విశాఖ జిల్లాకు మాత్రం ఒక్కటే ఇచ్చింది. అది కూడా జాబితా చూస్తే సీనియర్లుగా ఉన్న వారు చాలామందికి దక్కలేదు.ఇక విశాఖ జిల్లా నుంచి ప్రత్యేకంగా తీసుకుంటే ఒక మంత్రి పదవీ లేకుండా పోయింది. దానికి తోడు నామినేటెడ్ పదవులు అయినా తమ వారికి దక్కలేదన్న ఆవేదన ఎటూ ఉంది. ఇలా ఏడాది కాలంగా తమలో దాచిపెట్టుకున్న అసంతృప్తిని కాస్తా సీనియర్ నాయకుడు మినీ మహానాడు వేదికగా బయటపెట్టేసుకున్నారు. ఇప్పటికి పాతికేళ్ల క్రితం కేవలం రెండేళ్ల లోపు మాత్రమే మంత్రి పదవిని చేపట్టిన సీనియర్ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి 2014 నుంచి 2019 మధ్యలో కూడా అన్యాయం జరిగింది. ఆయనకు మంత్రి పదవి ఆనాడూ దక్కలేదు.అయితే టీటీడీ బోర్డు మెంబర్‌గా అయినా అవకాశం ఇచ్చారు. ఈసారి అది కూడా లేదు. దాంతోపాటు ఆయన సొంత నియోజకవర్గం పెందుర్తి నుంచి మాడుగులకు చివరి నిముషంలో బదిలీ చేశారు. అయినా తాతల నాటి బంధుత్వాలు కలుపుకుని మరీ బండారు అక్కడ స్థానికుడిని అనిపించుకుని గెలిచారు. ఆయన తాజాగా మినీ మహానాడులో మాట్లాడుతూ, ఏడాదిగా తమ నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేకపోయామని అన్నారు. ప్రజల వద్దకు వెళ్లాలీ అంటే అదోలా ఉందని కూడా చెప్పేశారు. నిధుల విషయంలో వివక్ష చూపిస్తున్నారని కూడా మండిపడ్డారు. ఇవన్నీ కూడా ఆయన సొంత ప్రభుత్వం మీదనే చేసిన విమర్శలుగా చూస్తున్నారు.అలాగే మరో సీనియర్ నేత మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అయితే మినీ మహానాడు సాక్షిగా అధికారులలో అవినీతి అక్రమాలు



పెరిగిపోయాయని నిందించారు. దాని వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని వాపోయారు. ఆయనకు ఎమ్మెల్సీ అయినా ఇవ్వలేదన్న బాధ ఉందని చెబుతారు. కుమారుడికి ఏ నామినేటెడ్ పదవి కూడా ఇవ్వలేదన్న ఆవేదన కూడా ఆయనలో ఉంది.ఈ ఇద్దరి కంటే ముందు భీమిలీ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు కూడా సందర్భానుసారం ప్రభుత్వం తీరు మీద పరోక్ష వ్యాఖ్యలే చేస్తున్నారు. ఆ మధ్యన ఆయన విశాఖ నుంచి విజయవాడకు నేరుగా విమాన సేవలు లేవని సామాజిక మాధ్యమాలలోనే పోస్టు చేసి సంచలనం సృష్టించారు. అంతే కాదు తరచూ అధికారుల మీద ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ తన అసంతృప్తిని అలా చెబుతున్నారన్న ప్రచారమూ ఉంది.శ్రీకాకుళం జిల్లాలో చూసుకున్నా ఇదే తీరుగా ఉంది. మాజీ మంత్రి పలాసా ఎమ్మెల్యే గౌతు శిరీష తండ్రి అయిన గౌతు శివాజీ కూడా జిల్లాలో పాలన మీద కాస్తా పెదవి విరిచే విధంగానే మాట్లాడారు. అభివృద్ధి విషయంలో కూడా చర్చించేందుకు జిల్లా స్థాయి సమావేశాన్ని కూడా ఏడాది కాలంలో పార్టీపరంగా పెట్టలేదని ఆయన అన్నారు. మరో వైపు మినీ మహానాడులో పలువురు నేతలు అసంతృప్తితోనే మాట్లాడారు. కనీసం నామినేటెడ్ పదవులు అయినా తమకు దక్కలేదన్న ఆవేదన వారిలో ఉంది.విజయనగరం జిల్లాలో జరిగిన మినీ మహానాడులో మరోసారి వైసీపీని అధికారంలోకి తీసుకురావద్దని సీనియర్ నేత అశోక్ గజపతిరాజు చెప్పడం మీద చర్చ సాగుతోంది. టీడీపీ కంచుకోటగా జిల్లాను మారుస్తామని నాయకులు ఒకవైపు చెబుతూంటే మళ్లీ ఈ సందేహాలు ఏమిటి అన్నది కూడా చర్చగా ఉంది. ఇదే సమావేశంలో మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు హాజరైనా పెద్దగా మాట్లాడకపోవడంతో అసంతృప్తి ఆయనలో గూడుకట్టుకుందా అన్న చర్చ సాగుతోంది.ఇక నామినేటెడ్ పదవులు దక్కిన వారు తమకు అవి చిన్నవిగా భావిస్తున్నారు. పార్టీలో తమకు సముచిత స్థానం లేదన్న వారి సంఖ్య కూడా పెరుగుతోంది. ఈ అసంతృప్తి తొలి ఏడాదిలోనే ఇలా ఉంటే రానున్న రోజులలో ఏ విధంగా ఉంటుంది అన్నది పార్టీలో చర్చ సాగుతోంది.జూనియర్ నాయకులు పెత్తనం చేయడం సీనియర్లను పక్కన ఉంచడంతో పుండు మీద కారం చల్లినట్లుగా ఉంటోందని అంటున్నారు. పార్టీ అధినాయకత్వం యువతరానికి పెద్ద పీట అని పదే పదే చెబుతూండడంతో సీనియర్ నాయకులకు ఇక చెక్ పెడతారన్న చర్చ సొంత పార్టీలోనే సాగుతోంది. దాంతో ఇక తేల్చుకోవడమే ఉత్తమమని సీనియర్లు అనేక చోట్ల గళం విప్పుతున్నారని అంటున్నారు.

# జగన్ తీవ్ర ఆవేదనకు ఏడాది!



అమరావతి,ఏడాది క్రితం సరిగ్గా ఇదే రోజు సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. టీడీపీ నాయకత్వంలో బీజేపీ, జనసేనతో కలిసి ఏర్పడిన కూటమికి 164 అసెంబ్లీ సీట్లు దక్కాయి. అంత వరకూ అధికారంలో ఉన్న వైసీపీ కేవలం 11 సీట్లకే పరిమితమైంది. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత, ఆ రోజు సాయంత్రం తాడేపల్లిలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఫలితాలు జగన్ నోట మాట రానివ్వలేదు. తీవ్ర గద్గద స్వరంతో, నిర్వేదంతో ఫలితాలపై స్పందించారు.ఐదేళ్ల పాలనలో ఎవరెవరికి ఏం చేశారో, వాళ్ల ఓట్లు అన్నీ ఏమయ్యాయో తెలియదని ఆయన వాపోయారు. ఇదే సందర్భంలో "ఎవరో మోసం చేశారు. ఎవరో అన్యాయం చేశారని అనొచ్చు. కానీ ఆధారాలు లేవు. ఏం జరిగిందో దేవుడికే తెలుసు. నేనైతే చేయగలిగిందేమీ లేదు. ప్రజల తీర్పు తీసుకుంటాను" అని పేర్కొన్నారు. ఇంకా ఆ రోజుతో ఆవేదనతో ఆయన ఏమన్నారో తెలుసుకుందాం."దేశంలో ఏ రాష్ట్రంలో జరగనన్ని సంక్షేమ పథకాలు, ఎక్కడా ఏ పేదవాడికీ దక్కని ప్రయోజనాలు, అవినీతికి తావు లేకుండా, నేరుగా వాళ్ల గుమ్మం వద్దకే తీసుకెళ్లే వ్యవస్థ ఏర్పాటు చేసినప్పటికీ, ఎందుకిలా జరిగిందో తెలియడం లేదు. ఈ ఫలితాల్ని చూస్తుంటే నిజంగానే ఆశ్చర్యం కలుగుతోంది. ఇలా జరుగుతుందని, ఫలితాలు ఇలా వస్తాయని ఊహించలేదు. పిల్లలు బాగుండాలని, వాళ్ల చదువులు బాగుండాలనే తాపత్రయంతో అమ్మ ఒడి అందుకున్న 53 లక్షల మంది తల్లులకు న్యాయం చేశాం. అక్కచెల్లెమ్మల పేరుతో 31 లక్షల మందికి ఇంటి పట్టాలు ఇచ్చాం. వాటిలో 22 లక్షల ఇళ్లు కట్టిస్తున్నాం. ఆ అక్కచెల్లెమ్మల ఓట్లు ఏమయ్యాయో తెలియదు. 66 లక్షల మంది అవ్వాతాతలకు, వితంతువులకు, వికలాంగులకు గతంలో ఎన్నడూ లేని విధంగా మంచి చేశాం. ఆ అవ్వాతాతలు చూపిన ఆప్యాయత ఏమైందో కూడా తెలియడం లేదు""దాదాపు కోటీ 5 లక్షల మంది పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మ లకు ఆసరా, చేయూతతో తోడున్నాం. సున్నా వడ్డీతో సైతం అండగా నిలిచాం. మరి ఆ కోటీ ఐదు లక్షల అక్కచెల్లెమ్మల ప్రేమాభిమానాలు ఏమయ్యాయో తెలియదు. 26 లక్షల మంది చేయూతను అందుకుంటున్న అక్క చెల్లెమ్మల ఆప్యాయత ఏమైందో తెలియదు""పిల్లల చదువుల కోసం ఏ తల్లీ, తండ్రీ ఇబ్బంది పడకూడదని మొట్టమొదటి సారిగా పూర్తి ఫీజు ఇస్తూ అండగా నిలవడం ద్వారా చదువుల్లో ఎప్పుడూ చూడని మార్పులు తీసుకొచ్చాం. ఏటా దాదాపు 12 లక్షల మందికి మంచి చేశాం. ఆ పిల్లలు, తల్లుల అభిమానం ఏమయ్యిందో తెలియదు. 54 లక్షల మంది రైతన్నలకు గతంలో ఎప్పుడూ చూడని విధంగా, జరగని విధంగా పెట్టుబడికి సహాయం మన ప్రభుత్వం వచ్చిన తర్వాతే చేశాం. మరి ఆ అరకోటి మంది రైతుల ప్రేమ ఏమైందో తెలియదు"ఇవన్నీ తన ఓట్లే అనుకుని, మరోసారి గెలుపుపై ధీమాతో ఉన్న జగన్‌కు%ౌ%దారుణమైన ఫలితాలు గట్టి షాక్ ఇచ్చాయి. అందుకే ఆయన నిర్వేదంతో మాట్లాడారు. ఏదో జరిగిందన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. అయితే ఆధారాలు లేకపోవడంతో ఏమీ మాట్లాడలేకపోతున్నట్టు మనసులో మాట బయట పెట్టారు. అపరిమితమైన అధికారం దక్కుతుందని కూటమి కూడా ఊహించలేదు. మరోవైపు దయనీయమైన ఫలితాల్ని మూటకట్టుకుంటామని జగన్ కలలో కూడా ఊహించలేదు.ఇప్పుడవన్నీ గతమయ్యాయి. ప్రజలు తలచుకుంటే, రాజకీయాల్లో ఓడలు బండ్లుబీ అలాగే బండ్లు ఓడలు అవుతాయని నిరూపణైంది. రాజకీయాల్లో జయాపజయాలు శాశ్వతం కాదని గుణపాఠం నేర్పే ఫలితాలవి. రుతువులు మారినట్టు, కష్టసుఖాలు కూడా కాల ప్రవాహంలో కొట్టుకుపోతుంటాయి. ఈ సత్యం తెలుసుకున్న వాళ్లే అప్రమత్తులై వుంటారు. కానీ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్ని పరిశీలిస్తే అధికార పక్షం తమ ప్రత్యర్థి పరాభవం నుంచి ఏమీ నేర్చుకోనట్టే కనిపిస్తోంది. ఏడాది క్రితం తీవ్ర దుఃఖంలో ఉన్న జగన్, ఆ తర్వాత క్రమంగా కోలుకున్నారు. ఏడాదికే మనదే మళ్లీ గెలుపు అనే నినాదంతో వైసీపీ శ్రేణుల్లో సమరోత్సాం నింపుతున్నారు. ఔను, కాలానికి మించిన బలశాలి, పాఠాలు నేర్పే గురువు మరొకరు ఉండరు.

# ఎర్రగడ్డ ఆసుపత్రిలో ఫుడ్ పాయిజన్...

హైదరాబాద్,ఫుడ్ పాయిజన్ కావడంతో ఓ మానసిక రోగి మృతిచెందిన సంఘటన ఎర్రగడ్డలోని మానసిక ఆస్పత్రిలో మంగళవారం చోటుచేసుకుంది. మరోముగ్గురు సతీష్ (33), కరుణ్ రెడ్డి (35), ఎల్లయ్య (43) పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఎర్రగడ్డలోని మానసిక ఆస్పత్రిలో ఉన్న రోగులు 70మందికి భోజనం చేసిన తర్వాత వాంతులు చేసుకుని అస్వస్థతకు గురికావడంతో వెంటనే సిబ్బంది ఆస్పత్రికి తరలించారు. ఇందులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అందులో చికిత్స పొందుతూ కరుణ్ అనే మానసిక రోగి మృతిచెందగా, మరో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. విషయం తెలిసిన వెంటనే హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, క్రిస్టినా జెడ్ చోంగ్తు, డిఎంహెచ్ఓ వెంకటి ఆస్పత్రిలో చికి త్స పొందుతు వారిని పరామర్శించారు.వైద్యులను అడిగి వారి ఆరోగ్యపరిస్థితి గురించి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా మానసిక రోగుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఆర్ఎంఓ ఫిర్యా దు మేరకు ఎస్ఆర్ నగర్ పోలీసులు కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో



ప్రాణాలు కోల్పోయిన మానసిక రోగి గుండెపోటు(కార్డియాక్ అరెస్)తో చనిపోయారని ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు. ఫుడ్ పాయిజన్ అయిన 35 మంది మానసిక రోగులు చికిత్స అందించామని, వారందరూ ఆరోగ్యంగానే ఉన్నారని పేర్కొన్నారు.

# ట్రంప్ చెప్పింది నిజం..! మోడీపై రాహుల్ ఫైర్..!



న్యూఢిల్లీ,పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ముగిసింది కానీ దీని మీద రాజకీయ మాటల తూటాలు మాత్రం పేలుతూనే ఉన్నాయి. ముఖ్యంగా బీహార్ ఎన్నికల వేళ ప్రధాని మోడీతో పాటు బీజేపీ నేతలు ఆపరేషన్ సింధూర్ ను తమ ఖాతాలోకి వేసుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలపై విపక్షాలు మండిపడుతున్నాయి. ఇదే క్రమంలో ఇవాళ కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని మోడీ టార్గెట్ గా విమర్శలు ఎక్కుపెట్టారు .భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణకు తానే ఇరుదేశాల్ని ఒప్పించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రకటనల్ని ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ ప్రధాని మోడీపై విమర్శలు గుప్పించారు. భారత్-పాక్ కాల్పుల విరమణకు ట్రంప్ సాయం చేశారనేది నిజమన్నారు. భోపాల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ట్రంప్ నుండి పిలుపు వచ్చిందని, నరేంద్రజీ వెంటనే లొంగిపోయారని, చరిత్ర దీనికి సాక్ష్యమని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

1971లో జరిగిన భారత్-పాకిస్తాన్ యుద్ధాన్ని కూడా రాహుల్ గాంధీ తెరపైకి తెచ్చారు. ఈ యుద్ధం ఫలితంగా బంగ్లాదేశ్ విముక్తి పొందిందన్నారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఇది జరిగిందన్నారు. అమెరికా బెదిరింపుల్ని పట్టించుకోకుండా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 1971లో పాక్‌ను విచ్ఛిన్నం చేసిందన్నారు. కాంగ్రెస్‌లోని సింహాలు అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడతాయని, అవి ఎప్పుడూ తలవంచవని గుర్తుచేశారు. రాహుల్ వ్యాఖ్యల్ని బీజేపీ తప్పుబట్టింది. రాహుల్ విమర్శలు పాకిస్తాన్ ఐఎస్ఐని తలపిస్తున్నాయని, ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని బీజేపీ నేత తుహిన్ సిన్హా ఎన్డీటీవీకి వెల్లడించారు.

## వరంల్‌లో కరోనా కలకలం

వరంగల్, వరంగల్ జిల్లాలో కరోనా కలకలం సృష్టిస్తోంది. వరంగల్‌లో ఓ ప్రైవేటు- ఆస్పత్రిలో ఆరుగురుకి కరోనా పాజిటివ్ వచ్చినట్లు- తెలుస్తోంది. తీవ్రమైన దగ్గు, జ్వరం, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగడంతో కరోనా నిర్ధారణ పరీక్ష చేయగా పాజిటివ్ వచ్చినట్లు- తెలుస్తోంది. దీంతో వరంగల్ ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని నెటిజన్లు కోరుతున్నారు. వరంగల్‌ను కం-టైన్‌మెంట్ జోన్ ప్రకటిస్తే బాగుంటుందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

# జీహెచ్ఎంసీ బార్లకు దరఖాస్తుల వెల్లువ..



హైదరాబాద్, జీహెచ్ఎంసీ పరిధిలోని 24 బార్లకు మిగిలిన మూడు రోజుల వ్యవధిలో భారీగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ పీ. దశరథ్ తెలిపారు.నాంపల్లి కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. ఇటీవల రూరల్ ప్రాంతాల్లో బార్లకు అనూహ్యంగా అధిక దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. మొత్తంగా జీహెచ్ఎంసీతో కలిపి 28 బార్లకు పునరుద్ధరణ కోసం దరఖాస్తులను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు జీహెచ్ఎంసీ పరిధిలోని 24 బార్లకు 356 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. రూరల్ బార్ల కంటే ఎక్కువగా జీహెచ్ఎంసీలో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దరఖాస్తుల గడువు ఈ నెల 6వ తేదీ వరకూ ఉంటుందని స్పష్టం చేశారు. గత నెలలో రూరల్ పరిధిలో జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా 25 బార్లకు 1346 దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తుల ద్వారా ఎక్సైజ్ శాఖకు రూ.13.46 కోట్ల ఆదాయం లభించిందని చెప్పారు. మిగిలిన మూడు రోజుల్లో 3,000 నుండి 5,000 దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 24 బార్లతో పాటు, సరూర్‌నగర్, జాల్‌పల్లి, మహబూబ్‌నగర్, నిజామాబాద్,

Printed, Published & Owned by MEDE SHANTHI KUMAR, Printed at SPOORTHI PRINTERS, H.No: 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Dist: Nalgonda, State Telangana. Pin: 508001, Published From SPOORTHI PUBLICATIONS, H.No: 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Dist: Nalgonda, State Telangana. Pin: 508001 Editor: MEDE SHANTHI KUMAR.